తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | బుధవారం-16- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 50 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in






# తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీ పడాలన్నది మా ఆలోచన



- పారిశ్రామిక రంగానికి తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహం
- జినోమ్ వ్యాలీలో ఐకార్ బయాలజిక్స్ యూనిట్‌కు భూమిపూజ
- పెట్టుబడులపై పారిశ్రామిక వేత్తలకు సీఎం పిలుపు
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యం
- వ్యాక్సిన్లు, బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో తెలంగాణకు ప్రాధాన్యత
- బయో, ఫార్మా రంగాల్లో అధునాతన పరిశ్రమలకు ఆహ్వానం
- జినోమ్ వ్యాలీ పెట్టుబడుదారులకు ప్రభుత్వం స్వాగతం
- ఐకార్ లోగో ఆవిష్కరణ, వెబ్‌సైట్ ప్రారంభం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

పారిశ్రామిక రంగంలో పెట్టుబడులకు తెలంగాణ ప్రభుత్వం అవసరమైన ప్రోత్సాహకాలను అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పారిశ్రామిక రంగం అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, రాయితీలు, అనుమతులను మంజూరు చేయడం వంటి సానుకూల వాతావరణం కల్పిస్తామని చెప్పారు. శామీర్‌పేట్ జీనోమ్ వ్యాలీలో ఐకార్ బయాలజిక్స్ కొత్త యూనిట్‌కు ముఖ్యమంత్రి మంగళవారం భూమిపూజ నిర్వహించారు.

2లో..





## మల్లు భట్టి వ్యాఖ్యలపై బీజేపీ అధ్యక్షుడి లీగల్ నోటీసు

- మల్లు భట్టి వ్యాఖ్యలపై బీజేపీ అధ్యక్షుడి లీగల్ నోటీసులు
- రోహిత్ వేములపై అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణల డిమాండ్
- క్షమాపణలు లేని పక్షంలో పరువు నష్టం దావా హెచ్చరిక
- డిప్యూటీ సీఎం వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర అభ్యంతరం
- రాంచందర్‌రావు నియామకంపై మల్లు భట్టివిక్రమార్క వ్యాఖ్యలు
- కోర్టు తీర్పు కాపీతో లీగల్ నోటీసు సంలగ్నం

2లో..

## విద్యార్థుల మరణాలకు రేవంత్ బాధ్యత వహించాలి

- ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారన్న కేటీఆర్
- రేవంత్ ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శ
- విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపాటు



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

రాష్ట్రంలో విద్యార్థుల ఫుడ్ పాయిజనింగ్ ఘటనలకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఈ ఘటనలకు, విద్యార్థుల మరణాలకు రేవంత్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఏడాది కాలంలో వేలాది మంది విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ తో అనారోగ్యం పాలయ్యారని, వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ కూడా ఆయన చేతిలోనే ఉన్నప్పటికీ ఇంతవరకు ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శించారు. కనీసం ఒక తండ్రిగానైనా రేవంత్ స్పందించాలని... పిల్లలు కలిగిన ఒక తండ్రిగా కోరుతున్నానని కేటీఆర్ అన్నారు. మీ పిల్లలకు విషం కలిపిన ఆహారాన్ని ప్రభుత్వం పెడితే మీరు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారని... తగిన సమయంలో తీర్పు ఇస్తారని చెప్పారు.

## రేవంత్ రెడ్డి వాదన గట్టిగా వినిపించాలి!

- తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేయదన్న బండి సంజయ్
- కేంద్ర ప్రభుత్వానికి రెండు రాష్ట్రాలు సమానమేనని వ్యాఖ్య
- ముస్లింలను కలిపి బీసీలకు అన్యాయం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపణ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరగనున్న సమావేశంలో తెలంగాణ వాణిని బలంగా వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు. కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పిలుపు వచ్చింది. రేపు ఈ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం చేయదని ఆయన అన్నారు. కేంద్రానికి రెండు రాష్ట్రాలు సమానమేనని స్పష్టం చేశారు.

2లో..




## చిరంజీవి ఇంటి నిర్మాణం ఇష్యూ

### అధికారులను ఆదేశించిన తెలంగాణ హైకోర్టు

- జీహెచ్ఎంసీ దరఖాస్తుపై చట్టబద్ధంగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశం
- రిటెయిన్ వాల్ క్రమబద్ధీకరణకు చిరంజీవి దరఖాస్తు
- స్పందించని అధికారులు.. హైకోర్టును ఆశ్రయించిన చిరంజీవి
- పునరుద్ధరణ పనులు చట్టబద్ధమేనని న్యాయవాది వాదనలు

2లో..






## కీలక మలుపు తిరిగిన స్వామి హత్య కేసు

యాదాద్రి, (తెలంగాణ ముచ్చట్లు)

జిల్లాలోని కాటేపల్లి గ్రామ శివారులో జరిగిన స్వామి హత్య కేసు కీలక మలుపు తిరిగింది. ఈ కేసు విచారణలో సంచలన విషయాలు వెలుగు చూశాయి. మంగళవారం నాడు డీసీపీ ఆకాంక్ష్.. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడిరచారు. స్వామి హత్యకు అక్రమ సంబంధమే కారణమని తేల్చారు. చెల్లి వరుసైన మహిళతో ఇల్లీగల్ రిలేషన్‌షిప్ పెట్టుకోవడంతో..



2లో..

## బీసీలను విడదీసే కుట్ర జరుగుతోంది

- బీసీ రిజర్వేషన్ల అంశంపై స్పందించిన తలసాని శ్రీనివాస్ యాదవ్
- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని మండిపాటు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బీసీ రిజర్వేషన్ అంశంపై తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద బీఆర్ఎస్ చేపట్టిన బీసీ ధర్నాకు హాజరైన తలసాని మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీలను విడదీసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అని చెప్పి కాంగ్రెస్ మోసం చేసిందని మండిపడ్డారు. సాధ్యం కాని విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడం విడ్డూరమని అన్నారు.

2లో..




## కాంగ్రెస్ నేత హత్య కేసులో కీలక విషయాలు

- అనిల్ కారు నిర్మానుష్య ప్రాంతానికి రాగానే ఆయనపై దుండుగులు కాల్పులు
- కారులోనే మృతిచెందిన అనిల్
- హైదరాబాద్‌లోని ప్రముఖ నిర్మాణ సంస్థ యజమానులతో అనిల్‌కు ఓ భూమి విషయంలో వివాదం

2లో..





తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : పొట్లపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీ పడాలన్నది మా ఆలోచన

(మొదటి పేజీ తరువాయి)





ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, శాసనసభ్యులు పి. సుదర్శన్ రెడ్డి, ఐకార్ మేనేజింగ్ డైరెక్టర్ సూదిని ఆనంద రెడ్డితో పాటు అధికారులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. ఐటీ, ఎలక్ట్రిక్ వెహికిల్స్, ఫార్మా, బయో సైన్సెస్‌లతో పాటు ఇతర రంగాల్లో పెట్టుబడులతో ముందుకొచ్చే పారిశ్రామిక వేత్తలకు అన్ని విధాలుగా ప్రోత్సాహాన్ని అందిస్తామని స్పష్టం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పెట్టుబడులకు చైనాకు ప్రత్యామ్నాయంగా పారిశ్రామిక రంగం భారత్ వైపు దృష్టి సారించగా, అందుకు అత్యుత్తమ గమ్యస్థానంగా తెలంగాణ ఉండాలన్న సంకల్పంతో పనిచేస్తున్నామన్నారు.

తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీ పడాలన్నది మా ఆలోచన. 2047 నాటికి దేశం 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని నిర్దేశించగా, అందులో తెలంగాణ నుంచి 10 శాతం మేరకు కంట్రిబ్యూట్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నిర్దేశిత గడువు నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలని లక్ష్యంతో పెట్టుకున్నామని తెలిపారు. బల్క్ డ్రగ్స్, వాక్సిన్ల తయారీలో ప్రపంచంలోనే తెలంగాణకు పేరు ప్రఖ్యాతులు వచ్చాయంటే ఇక్కడి పారిశ్రామిక వేత్తల కృషి ఎంతో ఉంది. కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని బయపెడుతున్న సమయంలో జినోమ్ వ్యాలీ నుంచే వ్యాక్సీన్లు తయారు చేసి దాదాపు వంద దేశాలకు సరఫరా చేసిన సందర్భం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమన్నారు. ఈరోజు దేశంలో 33 శాతం వ్యాక్సీన్లు తెలంగాణ నుంచి ఉత్పత్తి అవుతుండగా, 40 శాతం మేరకు బల్క్ డ్రగ్స్ ఉత్పత్తు చేస్తున్నామంటే ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టిన వారు ఎంతో నిబద్ధతతో పనిచేస్తూ దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చారు. ఈ మధ్య కాలంలో బయో, ఫార్మసీ రంగంలో కూడా ప్రపంచంలోని అత్యాధునిక విధానాలు అవలంభిస్తున్న పరిశ్రమలను అహ్వానించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని

జినోమ్ వ్యాలీ పెట్టుబడుదారులకు స్వాగతం పలుకుతున్నామన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా ప్రోత్సాహకాలను అందిస్తుంది. మీ మద్దతు కావాలి. పెట్టుబడులు పెట్టండి అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు ఐకార్ లోగో ఆవిష్కరించగా, మంత్రి వివేక్ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు.



# మల్లు భట్టి వ్యాఖ్యలపై బీజేపీ అధ్యక్షుడి లీగల్ నోటీసు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు షాక్ తగిలింది. రోహిత్ వేముల ఆత్మహత్యపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గానూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు లీగల్ నోటీసులు పంపించారు. బేషరతుగా మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.క్షమాపణలు చెప్పని పక్షంలో క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని.. 25 లక్షలకు పరువు నష్ట దావా వేస్తానని హెచ్చరించారు. గతంలో కోర్టు ఇచ్చిన తీర్పు కాపీని బీజేపీ చీఫ్ తరపు న్యాయవాది అటాచ్ చేశారు. నాలుగు రోజుల క్రితం ఢిల్లీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుపైన సంచలన ఆరోపణలు చేశారు. ఏఐసీసీ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సెంట్రల్ యూనివర్సిటీల స్థితిగతులపై మాట్లాడుతూ.. హెచ్‌సీయూలో విద్యార్థుల ఉద్యమాన్ని అణిచివేసేందుకు ప్రస్తుత రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు ప్రయత్నించారని ఆరోపించారు. బీజేపీ అధిష్ఠానం తెలంగాణ నూతన అధ్యక్షుడిగా రాంచందర్‌రావును ఎంపిక చేయడాన్ని తప్పుపడుతూ.. రోహిత్ వేముల హత్యకు కారకులైనవారికి బీజేపీ ప్రమోషన్లు ఇస్తోందంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాంచందర్‌రావు నియామకం ఎంత మాత్రం సమంజసం కాదని కామెంట్ చేశారు. దీనికి కౌంటర్‌గా ఈ రోజు బీజేపీ చీఫ్ లీగల్ నోటీసులు పంపించారు.

# చిరంజీవి ఇంటి నిర్మాణం ఇష్యూ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)






టాలీవుడ్ అగ్రనటుడు చిరంజీవికి చెందిన జూబ్లీహిల్స్ నివాసంలో జరుగుతున్న పునరుద్ధరణ పనులపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. చిరంజీవి దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించిన హైకోర్టు.. ఆయన నివాస నిర్మాణాలకు సంబంధించి దాఖలైన దరఖాస్తుపై చట్టబద్ధంగా నిర్ణయం తీసుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించింది.

చిరంజీవి తన ఇంటి పునరుద్ధరణలో భాగంగా నిర్మించిన రిటైన్ వాల్ క్రమబద్ధీకరణ కోసం 2025 జూన్ 5న జీహెచ్ఎంసీకి దరఖాస్తు చేశారు. అయితే, దానిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో.. ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. న్యాయస్థానంలో చిరంజీవి తరపు న్యాయవాది వాదిస్తూ.. 2002లోనే Go2 ఇంటి నిర్మాణానికి అనుమతులు పొందామని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పునరుద్ధరణ నిర్మాణాలు కూడా చట్టబద్ధమైన చర్యల అనుసరణలో భాగమేనని వాటిని పరిశీలించి అధికారికంగా క్రమబద్ధీకరించాలని కోరినప్పటికీ స్పందించలేదని కోర్టుకు విన్నవించారు. దీనిపై జీహెచ్ఎంసీ తరపు న్యాయవాది స్పందిస్తూ చిరంజీవి దరఖాస్తుపై త్వరలో చట్టపరమైన ప్రక్రియ ప్రారంభిస్తామని హైకోర్టుకు తెలిపారు. అన్ని వాదనలు విన్న ధర్మాసనం జీహెచ్ఎంసీ చట్టబద్ధంగా నిర్ణయం తీసుకుని తగిన ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశిస్తూ పిటిషన్ విచారణను ముగించారు. ఈ తీర్పుతో చిరంజీవి ఇంటి నిర్మాణాలకు సంబంధించి క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేసే అవకాశం ఉంది. తదుపరి నిర్ణయం చట్ట నిబంధనలకు అనుగుణంగా తీసుకోవాల్సి ఉంటుంది.

# రేవంత్ రెడ్డి వాదన గట్టిగా వినిపించాలి!

(మొదటి పేజీ తరువాయి)

బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని ముఖ్యమంత్రి వివరించాలని సూచించారు. కరీంనగర్‌లో పర్యటించిన బండి సంజయ్ మాట్లాడుతూ, బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని ఆయన నిలదీశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సమగ్ర సర్వేలో బీసీలు 51 శాతమని తేలితే, కాంగ్రెస్ సర్వేలో మాత్రం 46 శాతంగా ఉండటం ఏమిటని ప్రశ్నించారు. బీసీలలో ముస్లింలను కలపడం సరికాదని ఆయన అన్నారు. బీసీ ఆర్డినెన్స్‌ను తాము వ్యతిరేకించబోమని, కానీ బీసీల్లో ముస్లింలను కలిపితే మాత్రం అడ్డుకుంటామని తేల్చి చెప్పారు. బీసీ రిజర్వేషన్లలో ముస్లింలను కలుపుతూ అన్యాయం చేస్తోందని, బీసీ నాయకులు ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు.





# కీలక మలుపు తిరిగిన స్వామి హత్య కేసు

(మొదటి పేజీ తరువాయి)

అతన్ని చంపేశారని డీసీపీ తెలిపారు. జులై 13వ తేదీన కాటేపల్లి గ్రామ శివారులో స్వామి(38) బైక్‌పై వెళ్తుండగా కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో స్వామి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేయగా.. సంచలన విషయాలు వెలుగు చూశాయి. స్వామిని అతని భార్య, బావమరిది చంపేసినట్లు గుర్తించారు. వీరిద్దరినీ అదుపులోకి తీసుకుని విచారించగా.. అసలు వ్యవహారం బయటపడిరది. బామ్మర్ది మహేష్ భార్యతో స్వామి అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయం తెలిసిన స్వాతి.. భర్త స్వామిని నిలదీసింది. దీంతో ఆమెను వేధించసాగాడు. మరోవైపు.. బామ్మర్ది మహేష్‌కు కూడా ఈ అక్రమ సంబంధం వ్యవహారం తెలియడంతో.. స్వామిపై పీకల్లోతు పగ పెంచుకున్నాడు. ఇక్కడ ఇంకో ట్విస్ట్ ఉందండోయ్.. స్వామి భార్య స్వాతికి కూడా వెరొకరితో ఇల్లీగల్ రిలేషన్ ఉంది. సాయి కుమార్ అనే వ్యక్తితో స్వాతి రహస్య ప్రేమాయణం సాగిస్తోంది. ఈ క్రమంలో స్వామిని అడ్డు తొలగిస్తే అన్నీ సెట్ అవుతాయని ఇటు స్వాతి, ఆమె ప్రియుడు.. అటు బామ్మర్ది మహేష్ భావించారు. ఇంకేముంది.. ముగ్గురూ కలిసి పక్కా ప్లాన్ వేశారు. మరో వ్యక్తిని తమ గ్యాంగ్‌లో చేర్చుకుని.. అతని సహకారంతో స్వామిని టార్గెట్ చేశారు. అనుకున్నట్లుగానే జులై 13వ తేదీన రాత్రి స్వామికి స్పాట్ ఫిక్స్ చేశారు. ఆ రోజున స్వామి తన స్నేహితుడు వీరబాబు బైక్‌పై పల్లెర్లకు వెళ్తున్నారు. ఈ విషయాన్ని స్వాతి.. మహేష్, సాయి కుమార్‌లకు తెలిపింది. అప్పటికే అద్దె కారును తీసుకున్న వీరు.. స్వామి బైక్‌ను ఫాలో అయ్యారు రాయగిరిమోత్కూర్ రోడ్డులో కారుతో వెనుక నుంచి బలంగా ఢీకొట్టారు. ఈ ఘటనలో స్వామి అక్కడికక్కడే మృతి చెందగా.. వీరబాబుకు తీవ్ర గాయాలు అయ్యాయి. అతనికి గాంధీ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ కేసులో నిందితులైన గుంటి సాయి కుమార్, మృతుడి భార్య స్వాతి, మహేష్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు డీసీపీ ఆకాంక్ష్ తెలిపారు. నిందితుల వద్ద నుంచి 4 మొబైల్ ఫోన్లు, ఒక హోండా షైన్ బైక్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

# బీసీలను విడదీసే కుట్ర జరుగుతోంది

(మొదటి పేజీ తరువాయి)

బీసీలు తలుచుకుంటే రాజకీయ భూకంపం వస్తుందని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో బీసీలంతా ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళతామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై గతంలో పలువురు ముఖ్యమంత్రులు తీర్మానాలు చేశారని గుర్తుచేశారు. కానీ రిజర్వేషన్ల అంశం రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో పెడితే తప్ప అది సాధ్యం కాదని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లపై అప్పుడే అంతా అయిపోయినట్లుగా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రికి సన్మానం చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు.



# కాంగ్రెస్ నేత హత్య కేసులో కీలక విషయాలు

మెదక్, (తెలంగాణ ముచ్చట్లు):



జిల్లాలోని కొల్చారం మండలం వరిగుంతం శివారులో గత రాత్రి కాల్పుల్లో మరణించిన కాంగ్రెస్ నేత అనిల్ హత్య కేసులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అనిల్ ప్రయాణిస్తున్న కారును హైదరాబాద్ నుంచి మరో కారు, ఆటో వెంబడిరచినట్లు సీసీ టీవీ ఫుటేజ్ ద్వారా బయటపడిరది. అనిల్ కారు నిర్మానుష్య ప్రాంతానికి రాగానే ఆయనపై దుండుగులు కాల్పులు జరిపారు. కారులోనే అనిల్ మృతిచెందాడు. అయితే కడప జిల్లాకు చెందిన ఎమ్మెల్యే కుటుంబంతో గత కొన్నేళ్లుగా అనిల్‌కు వివాదాలు ఉన్నట్లు తెలుస్తోంది. డబ్బు, భూ వివాదాలలో సదరు ఎమ్మెల్యే కుటుంబానికి చెందిన కారును అనిల్ లాక్కొచ్చినట్లు సమాచారం.

మరోవైపు హైదరాబాద్‌లోని ప్రముఖ నిర్మాణ సంస్థ యజమానులతో అనిల్‌కు ఓ భూమి విషయంలో వివాదం నడుస్తోంది. నానక్‌రామ్ గూడాలోని ఆరు గుంటల స్థలం విషయంలో వారి మధ్య పది రోజుల క్రితం గొడవ జరిగినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అనిల్ హత్యకు కారణాలపై అన్ని కోణాల్లోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అలాగే అనిల్ చనిపోతూ తన ఎడమ చేతిపై ఓ ఫోన్ నెంబర్‌ను రాసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఫోన్ నెంబర్‌కు అనిల్‌కు ఎలాంటి సంబంధం ఉందనే విషయంపై కూడా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో అనిల్ మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి అయ్యింది. ప్రభుత్వాస్పత్రి మార్చురీ వద్ద కాంగ్రెస్ నేత కుటుంబీకులను గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పరామర్శించారు. కాగా.. గత రాత్రి గాంధీభవన్‌లో ఓ మీటింగ్‌ను ముగించుని ఇద్దరితో కలిసి అనిల్ స్వగ్రామానికి బయలుదేరారు. తనతో పాటు ఉన్న ఇద్దరిని వారి ఇంటి వద్ద దించి.. గ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యలో నిర్మానుష్య ప్రాంతంలో కాల్పులు చోటు చేసుకున్నాయి. అనిల్ ప్రయాణిస్తున్న కార్ ముందు ఒక వాహనం, వెనకాల ఒక వాహనం ఫాలో అయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనా స్థలానికి సమీపంలో పాడుబడిన రైస్ మిల్లులో ఉన్న సీసీ కెమెరా ఫుటేజ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కారు నడుపుతన్నది అనిల్‌గా గుర్తించారు. కారు అద్దాలను దించి మాట్లాడుతున్న సమయంలోనే కాల్పులు జరిపినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వెంటనే వారి నుంచి తప్పించుకునే క్రమంలో అనిల్ తన కారును పక్కనే ఉన్న పొలాల్లోకి తీసుకెళ్లినట్లు సమాచారం. దీన్ని గుర్తించిన స్థానికులు అనిల్‌ను ఆస్పత్రికి తరలించే లోపే మార్గమధ్యలోనే మృతిచెందాడు. కాంగ్రెస్ నేత మృతిపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేపట్టారు.



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
బుధవారం-16- జూలై 2025


# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- మాడకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన
- డిఎంహెచ్ఓ శ్రీనివాసులు

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:



మాదొక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వనపర్తి డిఎంహెచ్వో శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మోజర్ల ఉద్యానవన కళాశాల వారు పెద్దమందడి మండలం మదిగట్ల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్యతిధిగా డిఎంహెచ్వో శ్రీనివాసులు హాజరయ్యారు.మాదక ద్రవ్యాలు,మత్తు డ్రింక్స్ సేవించడం వల్ల కలిగే నష్టాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.పెద్దమందడి మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మద్దిగట్ల మోజర్ల, నందు, మాదక ద్రవ్యాలు, మత్తు పానీయాలు సేవించుట ద్వారా కలిగే నష్టాలు, వాటి నివారణ చర్యల గురించి, జిల్లా వైద్య ఆరోగ్య విభాగ అధిపతి(డిఎంహెచ్ఓ)శ్రీనివాసులు, మరియు, ఉద్యానవన కళాశాల ఆచార్యులు శ్రీమతి విద్యా, శ్రీ భాస్కర్, పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

వీటి గురించి అవగాహన చేసుకోవడం జాగ్రత్తగా ఉండడం, విజయాలు తెలుసుకోవడం, ఆరోగ్యంగా ఉండడం, బాధ్యతగా ఉండడం, చైతన్యం కలిగించుకోవడం, రక్షణ, మార్పు మొదలకు ప్రయోజనాలు నివారణ ద్వారా కలుగుతాయి. ఆరోగ్య నష్టం, బలహీనత, వ్యసనం, పరువు నష్టం, ఆర్థిక నష్టం, చిన్న నేరాలు, గృహబంగం, ఆత్మహత్య మొదలగు నష్టాలు ఉంటాయని తెలిపినారు.

ఈ కార్యక్రమంలో, శ్రీనివాసులు వైద్య ఆరోగ్య విభాగా అధిపతి వనపర్తి, ఉద్యానవన కళాశాల డాక్టర్.పి.సైదయ్య, ఆచార్యులు డాక్టర్.జి. విద్యా, భాస్కర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వరప్రసాదరావు, మాజీ ఎంపిటిసి లు, రామ్ చంద్రయ్య గౌడ్, చాపల సత్యరెడ్డి, గట్టుమన్యం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుచ్చిలింగం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్యం, మరియు ఉపాధ్యాయులు డి .రణధీవ్, పి.వెంకటస్వామి , గద్వాల కృష్ణ, ఎ.భగవంతు, పుల్లయ్య, మధుసూదన్, ఎన్. వెంకటస్వామి, చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

- మోజర్ల ఉద్యాన కళాశాల ప్రొఫెసర్ భాస్కర్, విద్య

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:



రక్తదానం ప్రాణదానంతో సమానమని మోజర్ల ఉద్యానవన కళాశాల ప్రొఫెసర్ భాస్కర్, విద్య అన్నారు. ఉద్యాన కళాశాల వారు రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా పెద్ద మందడి మండలం మద్దిగట్ల మోజర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రెండు జంట గ్రామాల నుండి దాదాపు 23 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం చేయడం ద్వారా ఎంతో మందికి అవసరమైనప్పుడు రక్తాన్ని అందించడానికి వీలవుతుంది తద్వారా ప్రాణాలను కాపాడవచ్చు. ప్రమాదాలు జరిగినప్పుడు రోగులకు మరియు రక్తం అవసరం ఉన్నవారికి ఈ బ్లడ్ బ్యాంకు ద్వారా అందించడం జరుగుతుందని తెలిపినారు. ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు మద్దిగట్లమోజర్ల గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధిపతి శ్రీనివాసులు, ఉద్యానవన కళాశాల డాక్టర్.పి.సైదయ్య, ఆచార్యులు డాక్టర్.జి. విద్యా, భాస్కర్, వైద్యులు జ్యోతి, వర్షిత, ప్రవల్లిక , అసోసియేట్ డిన్. డాక్టర్.షహానాజ్, రెడ్ క్రాస్ సంస్థ పాలక మండలి సభ్యులు అహ్మద్, రమేష్, జంట గ్రామాల పెద్దలు మాజీ ఎంపిటిసి లు. రామచంద్రయ్య గౌడ్, చాపల సత్య రెడ్డి, బుచ్చిలింగం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వరప్రసాద్ రావు, ఉపాధ్యాయులు డి.రణధీవ్, పి.వెంకటస్వామి, గద్వాల కృష్ణ, ఎ.భగవంతు, పుల్లయ్య, మధుసూదన్, ఎన్ వెంకటస్వామి, చిన్నారెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ రైల్వే బ్రిడ్జి డిజైన్ అనుమతులపై రైల్వే అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:



హైదరాబాద్‌లోని రైల్ భవన్‌లో నేడు షాద్‌నగర్ శాసనసభ సభ్యుడు వీర్లపల్లి శంకర్ రైల్వే ఉన్నతాధికారులను కలిసి షాద్‌నగర్ రైల్వే బ్రిడ్జి డిజైన్ అనుమతుల పురోగతిపై చర్చించారు. షాద్‌నగర్, బుచ్చిగూడ గ్రామాల మధ్య రహదారి అనుసంధానానికి ఇరు వైపులా రెండు భుజాలతో కూడిన రైల్వే బ్రిడ్జి డిజైన్ చేసిన విషయం తెలిసిందే.

ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం ఎల్.సి. సంఖ్య 27 వద్ద మూడు దారులను కలుపు త్రిభుజాకార జంక్షన్ రూపొందించనున్నారు. ఇందులో మూడవ దారి చటాన్‌పల్లి వైపు ఏర్పాటుచేయనున్న బ్రిడ్జికి సంబంధించిన డిజైన్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, దక్షిణ మధ్య రైల్వే ఉప ప్రధానమండల మేనేజర్ ఉదయ్‌నాథ్, ప్రధాన ప్రాజెక్టు నిర్వాహకుడు సామ్బశివరావును ఎమ్మెల్యే కోరారు.ఈ సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ రవీందర్, సహాయ ఇంజినీర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సైన్య ఆధునీకరణలో కృష్ణారావుది చెరగని ముద్ర



జనరల్ కృష్ణారావు భారత ప్రసిద్ధ సైనిక అధికారులలో ఒకరు. ఆయన దూరదృష్టి గలవారు. 1971లో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో పాల్గొని అపూర్వ ధైర్యసాహసాలు ప్రదర్శించారు. బంగ్లాదేశ్ విముక్తి సమయంలో ఆయన చేసిన సేవలు అసమానాలు. 1980 దశక ప్రారంభంలో భారత సైన్యాన్ని ఆధునీకరించడం ప్రారంభించారు. ఒక తరం సైనికులను ప్రేరేపించారు. జనరల్ కె.వి. కృష్ణారావుగా ఖ్యాతి నందిన కొటికల పూడి వెంకట కృష్ణారావు, జూలై 16 1923న విజయవాడలో కె.ఎస్. నారాయణ రావు, లక్ష్మీరావు దంపతులకు జన్మించారు. ఆయన ఆగష్టు 9, 1942 న ఇండియన్ ఆర్మీలో చేరారు. 1947 లో విభజన వరకు, యువ అధికారిగా ఉన్నపుడే రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో నార్త్ వెస్ట్ ఫ్రాంటియర్, బెలూచిస్తాన్ లలో ఆయన పని చేశారు. దేశ విభజన సమయంలో తూర్పు, పశ్చిమ పంజాబ్‌లలో విధులు నిర్వర్తించారు. భారత సైనిక దళాల మాజీ ఛీఫ్ ఆయ్యాక, జమ్మూ కాశ్మీర్, నాగాలాండ్, మణీపూర్, త్రిపుర రాష్ట్రాలకు గవర్నరుగా పని చేసారు. ఆయన జమ్మూ కాశ్మీరు గవర్నరుగా మొదటిసారి 1989 జూలై 11 నుండి 1990 జనవరి 19, రెండవసారి 1993 మార్చి 13 నుండి 1998 మే 2 వరకు పనిచేసి చెరగని ముద్ర వేశారు. 1947 లో విభజన వరకు విస్తృతమైన పంజాబ్ అవాంతరాల సమయంలో, తూర్పు మరియు పశ్చిమ పంజాబ్ లలో పని చేశారు.1947 48లో జరిగిన భారత్‌పాక్ యుద్ధంలో పాల్గొన్నారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపక శిక్షకులలో కృష్ణారావు ఒకరు. 1949 51 మధ్య ఆయన డిఫెన్స్ అకాడమీలో పని చేశారు. 1965 66లో లడఖ్‌లో ఒక దళానికి, 1969 70లో జమ్మూ ప్రాంతంలో ఇన్‌ఫాంట్రీ విభాగానికి కమాండర్‌గా వ్యవహరించారు. 1970 72 మధ్య నాగాలాండ్, మణిపూర్‌లలో తిరుగుబాట్ల అణచివేత దళాలకు నేతృత్వం వహించారు. 1971 యుద్ధంలో రావు అందించిన సహకారం, దేశం యొక్క ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం కోసం చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండి పోతుంది. ఆ కాలంలో, ఆయన విభాగం 1971లో భారత పాకిస్తాన్ యుద్ధంలో కూడా పాల్గొంది. సిల్హెట్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడంలో, ఈశాన్య బంగ్లాదేశ్ విముక్తికి కీలక పాత్ర పోషించారు. ఆ యుద్ధంలో కృష్ణారావు చూపిన ధైర్యం, సాహసోపేత నిర్ణయాలు, నాయకత్వ ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం పరమ విశిష్ట సేవా పతకంతో సత్కరించింది. 1975 76 మధ్యకాలంలో, దేశ భవిష్యత్ రక్షణ కోసం పునర్వ్యవస్థీకరణ, ఆధునీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ ఛైర్మన్‌గా కూడా ఉన్నారు. ఆయన 197879 మధ్య ఆర్మీ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ గా పని చేశారు. తదనంతరం, పదోన్నతి పొందారు. 197981 మధ్య కాలంలో వెస్ట్రన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండిరగ్ ఇన్ చీఫ్ గా పని చేశారు. కృష్ణా రావు జూన్ 1, 1981 న ఆర్మీ స్టాఫ్ చీఫ్ గా నియమితులై, జూలై 1983 వరకు సమర్థ వంతంగా పని చేశారు. మార్చి 1982 నుండి జూలై 1983 వరకు సర్వీసులలో అత్యున్నత నియామకం అయిన చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ ఛైర్మన్ కూడా అయ్యారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో బర్మా, బెలూచిస్తాన్ లలో పని చేశారు. దేశ విభజన సమయంలో తూర్పు, పశ్చిమ పంజాబ్‌ల్లో విధులు నిర్వర్తించారు. ఆయన ఆర్మీ ఛీఫ్ గా 1983 లో పదవీ విరమణ చేసారు. కృష్ణారావు సేవలను గుర్తించిన కేంద్రం ఆర్మీ చీఫ్‌గా రిటైరైన అనంతరం ఆయనకు గవర్నర్‌గా అవకాశం కల్పించింది. 198489 మధ్య నాగాలాండ్, మణిపూర్, త్రిపుర గవర్నర్‌గా ఆయన పని చేశారు. మధ్యలో 1988లో కొంతకాలం పాటు మిజోరం గవర్నర్‌గా అదనపు బాధ్యతలను నిర్వర్తించారు. 1989 90 మధ్య, తర్వాత జమ్మూకాశ్మీర్‌లో ప్రాక్సీ యుద్ధం గరిష్ట స్థాయికి చేరుకున్నప్పుడు, 1993 1998 మధ్య జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా తిరిగి పని చేశారు. ఉగ్రవాదం, తిరుగుబాట్లతో అట్టుడికిన కశ్మీర్‌లో తిరిగి శాంతి నెలకొనేందుకు కృషి చేశారు. ఆయన జనవరి 30 2016 న న్యూఢిల్లీలో మరణించారు.

# టిడిపి చిల్వూర్ మండల అధ్యక్షుడిగా ఆరూరి రాజు

- పార్టీ పునర్వ్యవస్థీకరణ శ్రీకారం

చిల్పూర్,తెలంగాణ ముచ్చట్లు:



చిల్పూర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఆరూరి రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ పునర్వ్యవస్థీకరణ చర్యల నేపథ్యంలో ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించారు. మండల స్థాయిలో పార్టీ బలోపేతానికి ఇది దోహదపడుతుందనే అభిప్రాయాన్ని నాయకులు వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆరూరి రాజు మాట్లాడుతూ, ఈ పదవికి తనను ఎంపిక చేసిన పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట రజనీకాంత్, ముంజ వెంకట్రాజ్యం గౌడ్ లకు తన ఎన్నికకు ఇచ్చిన మద్దతుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి నిబద్ధతతో పని చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్ పాల్గొని, నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు. మండల, జిల్లా స్థాయి నాయకులు, యువజన విభాగం, మహిళా విభాగానికి చెందిన కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



# నలుగురికి ఎల్ వోసీ పత్రాలు అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

- నిమ్స్ లో మోకాలి శస్త్ర చికిత్స కోసం కారేపల్లి మండల వాసులకు రూ. 6లక్షలు మంజూరు

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో నలుగురికి మోకాలి శస్త్ర చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.6 లక్షలు మంజూరయ్యాయి. కారేపల్లి మండలం కొత్త కమలాపురం గ్రామానికి చెందిన కొల్లి నాగమ్మ, జాలా ధనమ్మ, మొండేపూడి కృష్ణారావు, మండేపూడి సత్యమ్మ లు మోకాలి శస్త్ర చికిత్స అవసరమై..ఆర్థిక తోడ్పాటు కోసం ఇటీవల ఎంపీ ని కలిసి విన్నవించగా.. వెంటనే స్పందించి మంజూరు చేయించిన ఎల్ వోసీ పత్రాలను మంగళవారం హైదరాబాద్ లోని తన నివాసం వద్ద బాధితులకు అందజేశారు. నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్) లో మోకాలి ఆపరేషన్ కోసం ఒక్కొక్కరికీ రూ. 1.50 లక్షల చొప్పున కేటాయించారని, శస్త్ర చికిత్స విజయవంతమై త్వరగా కోలుకోవాలని పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారంతా ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీకి బిసిలమంతా రుణపడి ఉంటాం

- టైలర్ రవి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:




దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీసీలకు 42 శాతం రాజకీయ మరియు ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ కల్పించినందుకు మీ శ్రీమంతా కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టైలర్ రవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ అది నాయకుడు రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నెరవేర్చుకున్నారు. బీసీల హృదయాల్లో చీర సాయ వారి స్థానం ఉంటుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలందరూ ముక్కుమడిగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఘన విజయం అందించాలన్నారు. 32 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లని 23 శాతానికి తగ్గించి, బీసీల నడ్డి విరిచిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు దూరమైందన్నారు. బిజెపి పార్టీ బీసీలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా చూసి కేంద్రంలో గద్దెనెక్కి బీసీలపై కపట ప్రేమ చూపిస్తుందని మండిపడ్డారు. దమ్ముంటే దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ అమలు చేసి చూపించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభలో 42 శాతం బీసీ బిల్లు అమల్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, హాయంలో బిల్లు పాస్ కావడం మరింత సంతోషాన్ని కలిగించిందని టైలర్ రవి హర్షం వ్యక్తం చేశారు.

# కేరళలో జపనీస్ ఎన్‌సెఫలైటిస్ కలకలం

- 26కు పెరిగిన మృతుల సంఖ్య..!

కేరళ లో జపనీస్ ఎన్‌సెఫలైటిస్ వ్యాధి కలకలం రేపుతోంది. గడిచిన వారం రోజులలో ఈ వ్యాధి బారినపడి 12 మంది ప్రాణాలు కోల్పోయారు. దాంతో ఈ ఏడాది ఇప్పటివరకు జపనీస్ ఎన్‌సెఫలైటిస్ బారినపడి మరణించిన వారి సంఖ్య 26కు పెరిగింది. కేరళ ప్రభుత్వ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడిరచాయి. కేరళలోని మొత్తం 35 జిల్లాలకుగాను 33 జిల్లాలో జపనీస్ ఎన్‌సెఫలైటిస్ ప్రభావం చూపుతోంది. కేవలం దిమా హసావో, హెయిలకండి జిల్లాల్లో మాత్రమే ఆ వ్యాధి ప్రభావం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో కేరళ ప్రభుత్వం అన్ని జిల్లాల ఆరోగ్య శాఖ అధికారులను అప్రమత్తం చేసింది. దేశంలోని మొత్తం జపనీస్ ఎన్‌సెఫలైటిస్ కేసులలో ఒక్క కేరళలోనే 50 శాతం ఉన్నాయని తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో 300 జపనీస్ ఎన్‌సెఫలైటిస్ కేసులు ఉన్నాయని కేరళ ఆరోగ్య శాఖ వెల్లడిరచింది. ఈ వ్యాధి 10 లోపు పిల్లలపై, 60 ఏళ్ల పైబడిన వృద్ధులపై ఎక్కువ ప్రభావం శాతం ఉన్నాయని తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో 300 జపనీస్ ఎన్‌సెఫలైటిస్ కేసులు ఉన్నాయని కేరళ ఆరోగ్య శాఖ వెల్లడిరచింది. ఈ వ్యాధి 10 లోపు పిల్లలపై, 60 ఏళ్ల పైబడిన వృద్ధులపై ఎక్కువ ప్రభావం చూపుతుందని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# పతంజలి కంపెనీ తక్కువ ధరకు 6జీ స్మార్ట్‌ఫోన్..?

సోషల్ మీడియాలో ఇటీవల ఓ వార్త హల్‌చల్ చేస్తున్నది. ఇది అందరినీ షాక్‌కు గురి చేస్తున్నది. యోగా గురువు బాబా రాందేవ్ పతంజలి కంపెనీ తక్కువ ధరకు అత్యాధునిక ఫీచర్లతో 6జీ స్మార్ట్‌ఫోన్ విడుదుల చేయబోతుందని వార్త చక్కర్లు కొడుతున్నది. 250 మెగాపిక్సల్ మెయిన్ కెమెరా, 200 వాట్స్ ఫాస్ట్ చార్జింగ్ తదితర ఫీచర్ల స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేయబోతున్నట్లుగా ప్రచారం జరుగుతున్నది. సోషల్ మీడియాలో ప్రచారమవుతున్న వివరాల ప్రకారం పతంజలి స్మార్ట్ మొబైల్ రియర్‌లో 250 మెగా పిక్సల్ ప్రైమరీ కెమెరా, 13మెగా పిక్సల్, 33 మెగా పిక్సల్ సపోర్టింగ్ కెమెరా, సెన్సార్లతో పాటు ఫ్రంట్‌లో 28 మెగా పిక్సల్ సెల్ఫీ కెమెరా, 6.74అంగుళాల సూపర్ డిస్‌ప్లే (రిఫ్రెష్ రేట్), మీడియాటెక్ డైమెన్సిటీ 8200 ప్రాసెసర్, 12జీబీ ర్యామ్, టీబీ స్టోరేజ్, 7000బ్యాటరీ, కేవలం 15 నిమిషాల్లో 100 శాతం చార్జ్ చేసే 200%ఔ% ఛార్జింగ్ సపోర్ట్‌తో మొబైల్‌ను లాంచ్ చేయనున్నారనే ప్రచారం జరుగుతున్నది. ఈ ఫోన్ ధర కేవలం రూ.25వేల నుంచి రూ.33వేల వరకు ఉంటుందని.. పతంజలి యాప్‌లో ఫోన్‌లో ఇన్‌బిల్ట్ యాప్స్‌గా వస్తాయంటూ పలు నివేదికలు పేర్కొన్నాయి. అయితే, ఇందులో ఏమాత్రం నిజం లేదని తేలింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫేక్ అని మార్కెట్‌కు చెందిన పలువురు పేర్కొంటున్నారు. పతంజలి ఆయుర్వేదం, అనుబంధ సంస్థ ఇప్పటి వరకు అధికారికంగా స్మార్ట్‌ఫోన్ బిజినెస్‌లోకి వస్తున్నట్లు ప్రకటించలేదు. అయితే, ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా 6జీ టెక్నాలజీ అందుబాటులోకి రాలేదు. ప్రస్తుతం పరిశోధనా, అభివృద్ధి దశలోనే ఉన్నది. ప్రపంచంలోని అతిపెద్ద టెక్ కంపెనీలు ఆపిల్, శామ్‌సంగ్ సైతం 6జీకి సైతం సిద్ధంగా లేదు. ఈ పరిస్థితుల్లో పతంజలి వంటి ఎఫ్ఎంసీజీ కంపెనీ అత్యాధునిక ఫీచర్లతో స్మార్ట్‌ఫోన్ విడుదల చేయడం అసాధ్యమే. అయితే, సోషల్ మీడియాలో ప్రచారమవుతున్న వార్తలపై ఇప్పటి వరకు కంపెనీ సైతం స్పందించలేదు.

# దేశంలో జోరందుకుంటున్న డిజిటల్ లావాదేవీలు..!

◆ ఒక్క రోజులో యూపీఐ చెల్లింపులు రూ.80 వేల కోట్లు..




దేశంలో డిజిటల్ లావాదేవీలు రోజురోజుకూ జోరందుకుంటున్నాయి. ప్రస్తుతం ఐదు రూపాయల కొత్తిమీరకు, రూ.ఐదు వేల షాపింగ్‌కు, లక్ష రూపాయల బంగారం కొనుగోలుకు కూడా యూపీఐ ద్వారానే చెల్లిపులు జరుగుతున్నాయి. ఇప్పుడు ఎవరి పర్సులో చూసినా డెబిట్, క్రెడిట్ కార్డులే తప్ప నగదు అంతగా కనిపించడం లేదు. ఈ ఏడాది జూన్ నాటికి దేశంలో రోజువారీ యూపీఐ లావాదేవీల సగటు 61.3 కోట్లు దాటిపోయింది. వాటి విలువ రూ.80 వేల కోట్లు. 2027 నాటికి రోజువారీ యూపీఐ లావాదేవీల సంఖ్య 100 కోట్లకు చేరుకుంటుందని నిపుణుల అంచనా. ప్రస్తుతం యూపీఐ లావాదేవీల్లో తెలంగాణ నాలుగో స్థానంలో నిలిచింది. ఎన్‌పీసీఐ డాటా ప్రకారం.. జూన్ నాటికి మహారాష్ట్ర, కర్ణాటక, యూపీ వరుసగా తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి.

**రూ.80 వేల కోట్లకు పెరిగిన విలువ :** 2016లో సాధారణంగా ప్రారంభమైన యూపీఐ చెల్లింపులు ఇప్పుడు తారాస్థాయికి చేరాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా రోజుకు 60 నుంచి 61.3 కోట్ల చొప్పున ప్రతి నెలలో 1,800 కోట్లకుపైగా యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయి. 2017 జూన్‌లో యూపీఐ లావాదేవీల రోజువారీ సగటు 3.5 లక్షలుగా ఉండగా.. ఈ ఏడాది జూన్ నాటికి అది 1,750 రెట్లు పెరిగి 61.3 కోట్లకు చేరింది. ఇదే సమయంలో రోజువారీ యూపీఐ లావాదేవీల విలువ రూ.80 వేల కోట్లకు పెరిగింది.

**అగ్రస్థానంలో మహారాష్ట్ర :** ఎన్‌పీసీఐ డాటా ప్రకారం.. ఈ ఏడాది జూన్ నాటికి యూపీఐ లావాదేవీల్లో మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, తెలంగాణ వరుసగా తొలి 4 స్థానాల్లో నిలువగా.. కేంద్రపాలిత ప్రాంతమైన లక్షద్వీప్ రూ.47.78 కోట్ల లావాదేవీలతో చిట్టచివరన ఉన్నది. గత నెల మహారాష్ట్రలో రూ.2,11,433.62 కోట్ల విలువైన 1,741.88 మిలియన్ల లావాదేవీలు జరిగాయి. ఇది జూన్‌లో దేశవ్యాప్తంగా జరిగిన మొత్తం యూపీఐ లావాదేవీల సంఖ్యలో 9.47 శాతానికి, విలువలో 8.80 శాతానికి సమానం. ఇదే సమయంలో తెలంగాణ వ్యాప్తంగా రూ.1,18,822.08 కోట్ల విలువైన 738.37 మిలియన్ల లావాదేవీలు జరిగినట్టు ఎన్‌పీసీఐ వెల్లడిరచింది.

**సాధారణ పరిమితి రోజుకు రూ.లక్ష :** సాధారణ వినియోగదారులు యూపీఐ ద్వారా రోజుకు 20 లావాదేవీలు నిర్వహించుకోవచ్చు. ఆ లావాదేవీల మొత్తం విలువ రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకు ఉండొచ్చు.

# చిన్న నగరాలవైపు దేశీయ ఐటీ పరిశ్రమ చూపు..!



దేశీయ ఐటీ పరిశ్రమ చూపు చిన్న నగరాలవైపు మళ్లింది. ఇన్నాళ్లూ బెంగళూరు, ఢల్లీఎన్‌సీఆర్ తదితర సంప్రదాయ ఐటీ హబ్‌లలోనే స్థిరపడుతూ వచ్చిన సాఫ్ట్‌వేర్ రంగం.. రూటు మార్చింది. వరంగల్, విశాఖపట్నం, కోయంబత్తూర్, ఉదయ్‌పూర్, నాగ్‌పూర్ వంటి ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లో తమ కార్యకలాపాలను ఐటీ కంపెనీలు విస్తరిస్తున్నాయి. ఈ క్రమంలోనే అక్కడ పనిచేసేందుకు ఉద్యోగులనూ పెద్ద ఎత్తున నియమించుకుంటూపోతున్నాయని ప్రముఖ హెచ్‌ఆర్ సేవల సంస్థ టీమ్‌లీజ్ చెప్తున్నది. జెనరేటివ్ ఏఐసహా ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల్లో మైసూరు నగరం ఆకర్షణీయంగా ఉందంటున్నది. ఈ నియామకాల్లో 32 శాతం ఇక్కడే జరిగాయన్నది.

**జోరుగా రిక్రూట్‌మెంట్స్ :** ఈ ఏడాది జనవరిజూన్‌లో దేశవ్యాప్తంగా ఉన్న టైర్2, 3 నగరాల్లో ఐటీ నియామకాలు పుంజుకున్నాయి. టీమ్‌లీజ్ తాజా గణాంకాల ప్రకారం ఇక్కడ గతంతో పోల్చితే 50 శాతానికిపైగా వృద్ధి కనిపించడం గమనార్హం. సాఫ్ట్‌వేర్ దాని అనుబంధ రంగాల్లో విధులను నిర్వర్తించేందుకు భారీగా ఆయా కంపెనీలు రిక్రూట్ చేసుకుంటున్నాయని తేలింది. ఇదే సమయంలో బెంగళూరు, ఢల్లీఎన్‌సీఆర్ వంటి మెట్రో సిటీల్లో 1215 శాతం వృద్ధే నమోదైంది. సహాయక పనులకు సంబంధించిన రిక్రూట్‌మెంట్లలో కూడా చిన్న నగరాల్లో 2431 శాతం పెరుగుదల ఉన్నది. పెద్ద నగరాల్లో ఇది 815 శాతమేనని టీమ్‌లీజ్ వెల్లడిరచింది.

**కొత్త కొలువులు.. :** ఫుల్‌స్టాక్ డెవలపర్లు, ఏఐ, మెషిన్ లెర్నింగ్ ఇంజినీర్లతోపాటు సైబర్‌సెక్యూరిటీ అనలిస్టులు, క్లౌడ్ స్పెషలిస్టులను ఎక్కువగా కొలువుల్లోకి తీసుకుంటున్నారు. కాగా, పెద్ద నగరాలతో పోల్చితే చిన్న నగరాల్లో నిర్వహణ వ్యయం తక్కువగా ఉండటం కూడా కలిసొస్తున్నదని ఇండస్ట్రీ విశ్లేషకులు చెప్తున్నారు.

**కలిసొచ్చిన కేసీఆర్ దూరదృష్టి :** పోరాడి సాధించుకున్న తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలబెట్టాలని రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న చర్యలు.. వరంగల్ తదితర నగరాలకు ఇప్పుడు కొత్త భవిష్యత్తునిస్తున్నాయి. హైదరాబాద్‌తోపాటు వరంగల్ వంటి ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ పెట్టుబడులు పెట్టాలని, పరిశ్రమలు నెలకొల్పాలని కంపెనీలను నాటి ప్రభుత్వం ప్రోత్సహించిన విషయం తెలిసిందే. అప్పట్లో ఐటీ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ సైతం ఈ దిశగా బలమైన నిర్ణయాలనే తీసుకున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో హైదరాబాద్‌కు ప్రత్యామ్నాయంగా వరంగల్ నగరం ఎదుగుతూ వచ్చిందన్న అభిప్రాయాలు ఐటీ ఇండస్ట్రీ నుంచి వ్యక్తమవుతున్నాయి. 2025లో భారతీయ ఐటీ సేవల రంగం.. ఉద్యోగ నియామకాల్లో విభిన్నంగా ఆలోచిస్తున్నది. మెట్రో నగరాల్లో కాకుండా, నాన్‌మెట్రో నగరాల్లో విస్తరిస్తూపోతున్నది. దీంతో దేశంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో ఐటీ సంబురం కనిపిస్తున్నది. నిజానికి గత ఏడాది నుంచే ఈ మార్పు చోటుచేసుకున్నది.




# బీఎస్ఎన్ఎల్ కస్టమర్లకు గుడ్‌న్యూస్..

◆ ఇప్పుడు సూపర్ ఫాస్ట్ ఇంటర్నెట్..

బీఎస్ఎన్ఎల్ ఇప్పుడు క్రమంగా దేశవ్యాప్తంగా 4జీ నెట్‌వర్క్‌ను అందిస్తోంది. పాత 2జీ/3జీ సిమ్ కార్డులు 4జీ నెట్‌వర్క్‌కు పూర్తిగా మద్దతు ఇవ్వవు. కొత్త 4జీ సిమ్ కార్డులతో ఇంటర్నెట్ వేగం, కాల్ కనెక్టివిటీ, డేటా సేవలు మెరుగుపడతాయి. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ఇప్పుడు దేశవ్యాప్తంగా తన 4జీ నెట్‌వర్క్‌ను విస్తరిస్తోంది. అలాగే త్వరలో 5జీ సేవలను ప్రారంభించాలని కూడా యోచిస్తోంది. బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు తమ పాత 2జీ / 3జీ సిమ్ కార్డును 4జీ లేదా 5జీ సిమ్‌కు అప్‌గ్రేడ్ చేయడం అవసరం అయింది. తద్వారా వారు మెరుగైన నెట్‌వర్క్ కవరేజ్, హైస్పీడ్ ఇంటర్నెట్, మెరుగైన కాలింగ్ అనుభవాన్ని పొందవచ్చు. మీరు కూడా పాత బీఎస్ఎన్ఎల్ సిమ్‌ను ఉపయోగిస్తుంటే మరియు ఇంటి నుండి ఆన్‌లైన్‌లో సిమ్‌ను ఎలా అప్‌గ్రేడ్ చేయాలో ఆలోచిస్తుంటే ఈ వార్త మీ కోసమే. మీ పాత సిమ్‌ను 4జీ / 5జీ సిమ్‌కు అప్‌గ్రేడ్ చేయడానికి దశల వారీ పద్ధతిని తెలుసుకోవడం చాలా ముఖ్యం. బీఎస్ఎన్ఎల్ 4జీ/5జీ సిమ్‌కి అప్‌గ్రేడ్ చేయడం ఎందుకు అవసరం..? బీఎస్ఎన్ఎల్ ఇప్పుడు క్రమంగా దేశవ్యాప్తంగా 4జీ నెట్‌వర్క్‌ను అందిస్తోంది. పాత 2జీ/3జీ సిమ్ కార్డులు 4జీ నెట్‌వర్క్‌కు పూర్తిగా మద్దతు ఇవ్వవు. కొత్త 4జీ సిమ్ కార్డులతో ఇంటర్నెట్ వేగం, కాల్ కనెక్టివిటీ, డేటా సేవలు మెరుగుపడతాయి. భవిష్యత్తులో బీఎస్ఎన్ఎల్ 5జీ సేవను ప్రారంభించినప్పుడు 4జీ అప్‌గ్రేడ్ ఉన్న సిమ్‌లు మాత్రమే దీనికి మద్దతు ఇస్తాయి.

# తగ్గుతూ వస్తున్న రిటైల్ ద్రవ్యోల్బణం

◆ జూన్‌లో 2.1 శాతంగా నమోదు




వరుసగా కొన్ని నెలలుగా తగ్గుతూ వస్తున్న రిటైల్ ద్రవ్యోల్బణం జూన్‌లో మరింతగా తగ్గి 2.1 శాతానికి దిగొచ్చింది. ఇది ఆరేళ్ల కనిష్ఠ స్థాయి. 2019 జనవరిలో నమోదైన 1.97% తర్వాత ద్రవ్యోల్బణం ఇంత దిగువకు రావడం ఇదే ప్రథమం. అలాగే రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గడం వరుసగా ఇది ఎనిమిదో నెల. రుతుపవనాలు సకాలంలో రావడం, విస్తృతంగా వ్యాపించడం కారణంగా ఆహార వస్తువుల ధరలు.. పత్యేకించి కూరగాయల ధరలు 19 శాతం ప్రతికూల వృద్ధిని నమోదు చేశాయి. ఇవి కాకుండా పప్పులు, పప్పు ఉత్పత్తులు, మాంసం, చేపలు, తృణ ధాన్యాలు, అనుబంధ ఉత్పత్తులుబీ చక్కెర, కన్ఫెక్షనరీ, పాలు, పాల ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాల ధరలు కూడా జూన్‌లో గణనీయంగా తగ్గాయని జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎసఓ) తెలిపింది. వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం మే నెలలో 2.82 శాతం ఉండగా గత ఏడాది జూన్‌లో 5.08 శాతంగా ఉంది.

**రెపో మరింత తగ్గుతుందా...? :** గత నవంబరు నుంచి ద్రవ్యోల్బణం తగ్గుతూ వస్తోంది. ప్రస్తుతం అది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు (ఆర్‌బీఐ) ప్రభుత్వం నిర్దేశించిన ద్రవ్యోల్బణం కట్టడి కనిష్ఠ పరిమితి 2 శాతానికి (ఎగువకు లేదా దిగువకు 2్ఙ సద్దుబాటుతో 4్ఙ స్థాయికి కట్టడి) అతి చేరువకు వచ్చింది. ఈ కారణంగా వచ్చే నెల మొదటి వారంలో జరుగనున్న ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) సమావేశంలో వడ్డీ రేటు మరింతగా తగ్గించవచ్చని అంటున్నారు. రిటైల్ ద్రవ్యోల్బణం గణనీయంగా తగ్గిన నేపథ్యంలో ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఆర్‌బీఐ రెపో రేటును 1 శాతం మేరకు తగ్గించింది. ఆగస్టులో మరో 0.25 శాతం తగ్గించవచ్చని భావిస్తున్నట్టు ఇక్రా చీఫ్ ఎకనామిస్ట్ అదితి నాయర్ అన్నారు.

**తెలంగాణలో కనిష్ఠం :** ప్రాంతాలవారీగా చూసినట్టయితే రిటైల్ ద్రవ్యోల్బణం తెలంగాణలో అత్యంత కనిష్ఠం 0.93 శాతంగా ఉండగా కేరళలో అత్యంత గరిష్ఠం 6.71 శాతంగా నమోదైంది. అంతే కాదు... గ్రామీణ ప్రాంతాల్లో జాతీయ సగటు కన్నా తక్కువ స్థాయిలో 1.72 శాతం ఉండగా పట్టణ ప్రాంతాల్లో 2.56 శాతంగా ఉంది.

# ఇక రైలులో అలాంటి ఆటలేవి సాగవు...




రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అధికారులు సీసీటీవీ పరికరాలు అత్యుత్తమ నాణ్యత కలిగి ఉండాలని రైల్వే అధికారులను ఆదేశించారు. ఇంతకుముందు అమలు చేసిన పాయలట్ ప్రాజెక్టులు సానుకూల ఫలితాలు ఇవ్వడంతో మరింత అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. ప్రయాణికుల భద్రత పెంపొందించడం కోసం ఇండియన్ రైల్వే సంచలన నిర్ణయం తీసుకుంటోంది. అందులో భాగంగా మొత్తం 74,000 కోచ్‌లు, 15,000 లోకోమోటివ్‌లలో సీసీటీవీ కెమెరాలను అమర్చే భారీ ప్రాజెక్టును ప్రకటించింది. ఈ చర్య ప్రధానంగా రైల్వే ప్రయాణాలను మరింత భద్రతగా మార్చడం కోసం తీసుకుందని అధికారులు చెబుతున్నారు.

పానిపట్‌లో జరిగిన ఒక దారుణమైన ఘటన, ఖాళీ రైలు కోచ్‌లో ఒక మహిళపై గ్యాంగ్‌రేప్ జరగడం వల్ల ఈ నిర్ణయానికి ప్రాధాన్యత సంతరించుకుంది. అటువంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా ఉండేందుకు రైల్వే అధికారులు మరింత కఠినంగా వ్యవహరించనున్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా వార్త ప్రకారం, రైల్వే భద్రతా విధానాలను పూర్తిగా సవరించి కొత్త పద్ధతులను తీసుకురావడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారు. ప్రతి రైలు కోచ్‌లో నాలుగు కెమెరాలు: వీటిలో రెండు కెమెరాలు కోచ్ ఎంట్రీ డోర్ల దగ్గర ఉండనున్నాయి. మరి కొన్ని సాధారణ ప్రాంతాల్లో ఉంటాయి. అయితే ప్రయాణికుల ప్రైవసీని దృష్టిలో ఉంచుకుని ప్రైవేట్ క్యాబిన్‌లు, వాష్‌రూములలో కెమెరాలు ఏర్పాటు చేయరు. ప్రతి లోకోమోటివ్‌లో ఆరు కెమెరాలు ఏర్పాటు చేస్తారు. ఇది సరిగ్గా పని చేయడానికి ఈ కెమెరాలు గంటకు 100 కిమీ వేగంతో రైళ్లు ప్రయాణిస్తున్నప్పటికీ స్పష్టమైన వీడియోలు రికార్డ్ చేయగల సామర్థ్యంతో ఉండనున్నాయి. అంతేకాదు, రాత్రి సమయంలో తక్కువ వెలుతురు ఉన్నప్పటికీ అధిక నాణ్యత ఫుటేజ్ చేయగల సామర్థ్యం కలిగిన కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అధికారులు సీసీటీవీ పరికరాలు అత్యుత్తమ నాణ్యత కలిగి ఉండాలని రైల్వే అధికారులను ఆదేశించారు. ఇంతకుముందు అమలు చేసిన పాయలట్ ప్రాజెక్టులు సానుకూల ఫలితాలు ఇవ్వడంతో మరింత అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. అదనంగా, ఇండియా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్‌తో కలిసి సీసీటీవీ ఫుటేజ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో సమన్వయపరచడం ఎలా చేయాలో పరిశీలించాలని సూచించారు.

# మార్కెట్లోకి బజాజ్ చేతక్ ఎలక్ట్రిక్ వెహికల్..!



భారతదేశ ప్రజల మనసులలో చెరగని ముద్ర వేసిన 'చేతక్' స్కూటర్ పేరుతో, బజాజ్ సంస్థ తమ ఎలక్ట్రిక్ వెహికల్ ను మార్కెట్లోకి తీసుకొచ్చింది. ఇది గత స్కూటర్ డిజైన్‌ను, ఆధునిక ఎలక్ట్రిక్ టెక్నాలజీని కలిపి రూపొందించిన ఒక అద్భుత సృష్టి. పాత చేతక్ నమ్మకానికి, సమర్థతకు పెట్టింది పేరు. ఇప్పుడు, ఈ ఎలక్ట్రిక్ వెర్షన్ స్థిరమైన రవాణాకు బజాజ్ కట్టుబడి ఉందని చాటుతుంది. దశాబ్దాలుగా భారతీయ వినియోగదారులకు నమ్మకమైన ద్విచక్ర వాహనంగా చేతక్ పేరు ప్రఖ్యాతులు సంపాదించింది. ఆ వారసత్వాన్ని ఈ కొత్త ఈవీ నిలబెడుతుందని సంస్థ చెబుతోంది. ఒకప్పుడు భారతీయ కుటుంబాలకు నమ్మకానికి, సమర్థతకు ప్రతీకగా నిలిచిన బజాజ్ చేతక్ స్కూటర్, ఇప్పుడు ఎలక్ట్రిక్ అవతారంలో ఎలక్ట్రిక్ వెహికల్ తిరిగి వచ్చింది. ఇది కేవలం ఒక వాహనం కాదు, తరతరాల భారతీయ రైడర్‌లకు భావోద్వేగ అనుబంధాన్ని, ఆధునిక రవాణా అవసరాలను కలిపి అందించే ఒక అద్భుతమైన పునరుజ్జీవనం. పాత చేతక్ అందించిన మన్నిక, ఆచరణాత్మకత జ్ఞాపకాలను గుర్తుచేస్తూనే, ఆధునిక చేతక్ ఎలక్ట్రిక్ వెహికల్ పట్టణ రవాణాలో నేటి సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటుంది. బజాజ్ సంస్థ చేతక్ పేరును తమ ఎలక్ట్రిక్ వాహనానికి తిరిగి తీసుకురావడం, భారతీయ వినియోగదారుల మనస్తత్వంపై వారికున్న లోతైన అవగాహనను తెలియజేస్తుంది. స్థిరపడిన బ్రాండ్ పేర్లు ప్రజల మనసులలో బలమైన నమ్మకాన్ని, ఆదరణను కలిగి ఉంటాయి. ఇది కొత్త సాంకేతికతలను ప్రజలు మరింత సులువుగా స్వీకరించడానికి సహాయపడుతుంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





# చల్లని నీళ్లు తాగుతున్నారా?

వేసవి ఆరంభంలోనే రాష్ట్ర వ్యాప్తంగా 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. అత్యవసరం అయితే తప్పా.. ఇళ్లలోంచి ఎవరూ బయటకు రాకూడదంటూ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తోంది.పగటి పూట మాత్రమే కాకుండా రాత్రి కూడా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఇండియాతో పాటు ప్రస్తుతం మలేషియా, ఇండోనేషియా, సింగపూర్, ఇతర దేశాలు 'హీట్ వేవ్'ను ఎదుర్కొంటున్నాయి. ఈ క్రమంలోనే వైద్యులు ఎప్పుడుపడితే అప్పుడు చల్లని లేదా ఐస్ వాటర్ తాగడం మానుకోవాలని సూచిస్తున్నారు. వైద్యులు సూచిస్తున్న అంశాలేవో ఇప్పుడు చూద్దాం.. 1. ఉష్ణోగ్రత 40 డిగ్రీలకు చేరుకున్నప్పుడు ఐస్ వాటర్ తాగకూడదు. ఒకవేళ అలా చేస్తే మన శరీరంలోని చిన్న రక్తనాళాలు పగిలిపోయే అవకాశం ఉంది. కాగా, ఇటీవలే ఓ వ్యక్తి తీవ్రమైన ఎండలో తన స్నేహితుడి ఇంటికి వెళ్లాడు. వెళ్లి వెళ్లగానే తాను చల్లబడేందుకు నీళ్లతో కాళ్లు, చేతులను శుభ్రంగా కడుక్కోగా అతడు అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. దీంతో ఇంట్లో వారు అతడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.2. ఆరుబయట ఉష్ణోగ్రత 38 డిగ్రీలకు చేరుకున్నప్పుడు చల్లని నీళ్లు కాకుండా.. గోరువెచ్చని నీటిని కాస్త నెమ్మదిగా తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. అదేవిధంగా వ్యక్తి కాళ్లు, చేతులు వేడికి గురైనట్లయితే వెంటనే కడుక్కోవద్దని తెలిపారు. ఎండలో వెళ్లొచ్చాక స్నానం చేయాలనుకుంటే కనీసం అరగంటైనా వేచి ఉండాలని చెబుతున్నారు. 3. బాడీలో హీట్‌ను తగ్గించుకునేందుకు ఒకవేళ వెంటనే స్నానం చేస్తే.. దవడ గట్టిపడి, స్ట్రోక్ వచ్చే అవకాశం లేకపోలేదని డాక్టర్లు చెబుతున్నారు. 4. ఎండలో వెళ్లొచ్చి చన్నీళ్లు తాగితే.. మనిషి గుండెలోని సిరలు, రక్తనాళాలు చాలా ఇరుకుగా ఉంటాయని, ఏ క్షణమైనా స్ట్రోక్‌కు దారితీయవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. ఏది ఏమైనా ఈ మండు వేసవిలో డీహైడ్రేషన్ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకుందాం. వైద్యుల విలువైన సలహాలు, సూచనలు పాటించి ప్రాణాలను కాపాడుకుందాం.

# పచ్చి కొత్తిమీర తింటే శరీరంలో ఏం జరుగుతుందో మీకు తెలుసా?

కొత్తిమీర వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. కొత్తిమీరను ఉపయోగించి ఎన్నో రకాల వంటలు తయారు చేస్తూ ఉంటారు. అలాగే ఎన్నో రకాల కూరల్లో లాస్ట్ లో చివరగా కొత్తిమీరను ఉపయోగిస్తూ ఉంటారు.ఇలా కొత్తిమీరను ఉపయోగించడం వల్ల అదే కూరకు రుచిని పెంచడంతోపాటు ఎన్నో రకాల ప్రయోజనాలను ఇస్తుంది. కాబట్టి కొత్తిమీరను తరచుగా తీసుకోవాలని వైద్యులు కూడా చెబుతూ ఉంటారు. అయితే కొందరు ఆహారం రూపంలో పచ్చి కొత్తిమీరను తీసుకుంటూ ఉంటారు. మరి అలా తీసుకుంటే ఏం జరుగుతుంది అలా తీసుకోవచ్చో లేదో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. అలాగే పచ్చి కొత్తిమీరను తీసుకుంటే శరీరంలో ఎలాంటి మార్పులు జరుగుతాయో కూడా ఇప్పుడు మనం తెలుసుకుందాం.. కాగా పచ్చి కొత్తిమీర తినటం వల్ల జీర్ణ




సమస్యలను దూరం చేస్తుంది. మలబద్ధకం సమస్యతో బాధపడేవారు పచ్చి కొత్తిమీరను తింటూ ఉంటే ఆ సమస్య త్వరగా తీరిపోతుంది. పచ్చి కొత్తిమీరను మజ్జిగలో కలిపి తాగడం వల్ల పొట్ట సంబంధిత సమస్యలు తొలగిపోతాయి. మధుమేహం బాధితులకు పచ్చి కొత్తిమీర ఎంతో మేలు చేస్తుంది. రోజూ కాస్త పచ్చికొత్తిమీర తింటే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. దీంతో రక్తంలో ఇన్సులిన్ పరిమాణం నియంత్రణలో ఉంటుంది. శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను తగ్గించడానికి కూడా కొత్తిమీర ఉపయోగపడుతుంది. ఫలితంగా గుండెపోటు సమస్యలు కూడా దరిచేరకుండా ఉంటాయి. పచ్చి కొత్తిమీరలో ఉండే మూలకం కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి సహాయపడుతుంది. పచ్చి కొత్తిమీరతో పాటుగా ధనియా వాటర్ ను కూడా కొలెస్ట్రాల్‌ను కంట్రోల్ చేస్తుంది..పచ్చికొత్తిమీరతో కళ్ల ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. దీనిలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. మన కళ్లను ఆరోగ్యంగా ఉంచేందుకు కూడా సహాయపడుతుంది. పచ్చి కొత్తిమీర తినడం వల్ల కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కంటిచూపు కూడా బాగా పెరుగుతుంది. అలాగే పచ్చి కొత్తిమీరలో ఉండే మూలకాలు మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచడానికి కూడా ఎంతగానో సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. మగవారితో పోలిస్తే ఆడవారికే మూత్ర సమస్యలు ఎక్కువగా ఉంటాయి.



# కోకోనట్ వాటర్

## ఈ సమయంలో తీసుకుంటే..

వేసవి కాలం మొదలైంది..ఉదయం 8 గంటలు నుంచే సూర్యుడు భగభగ మండుతున్నాడు. దీని వల్ల ప్రజలు వారి రోజువారీ పనులు కూడా చేసుకోలేకపోతున్నారు. చెమటలు పట్టి మన శరీరంలో ఉండే లవణాలు బయటకి పోతాయి. ఈ సమయంలో చల్లగా ఏదైనా తాగాలనిపిస్తుంది. కొందరు శీతల పానీయాలు, ఐస్ క్రీం లాంటివి తీసుకుంటారు. ఇవి తీసుకోవడం కొంతవరకే మంచిదే కానీ, కొత్త రోగాలను తెచ్చిపెడతాయి. వేసవి వచ్చిందంటే చాలా మంది బాగా అలసిపోతారు. ఎందుకంటే మన శరీరంలో ఉండే నీరు బయటకు పోతుంది. కాబట్టి, ఎక్కువ నీరు ఉన్న ఆహారాన్ని జ్యూస్‌లతో కలిపి తీసుకోవాలి. ఎండాకాలం ఎంత ఎండగా ఉన్నా శరీరంలో నీరు, లవణాలు క్రమం తప్పకుండా భర్తీ చేస్తే మారుతూ ఉంటే వేసవి కాలం ముగిసే వరకు ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరవు. కాబట్టి, నీటి శాతం ఎక్కువ ఉండే ఆహారాలను, జ్యూస్ లను తీసుకోవాలి. చాలా మంది కోకోనట్ వాటర్ తీసుకుంటారు. అయితే, ఇది ఏ సమయంలో తీసుకోవాలో ఇక్కడ చూద్దాం.. నీరు ఎక్కువగా ఉండే ఆహారాలలో కొబ్బరి బొండం కూడా ఒకటి. ఈ ప్రకృతిలో చాలా ఆహారాలు కలుషితమవుతాయి, కానీ కొబ్బరి బొండం మాత్రమే చెట్టు నుంచి దొరుకుతుంది. అయితే, దీన్ని తాగడానికి కూడా ఒక సమయం ఉంటుంది. ఆ సమయంలో తీసుకుంటే.. అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయి. నివేదికల ప్రకారం, కొబ్బరి బొండం ఉదయం 10 గంటలలోపు తాగాలి. ఇది మన శరీరంలో సెలైన్ వాటర్‌లా పని చేస్తుంది. అందుకే మనం అలసిపోయినప్పుడు కానీ, మోషన్స్ అయినప్పుడు కానీ కోకోనట్ వాటర్ తాగమని వైద్యులు చెబుతారు.




# ఐరన్ కడాయిలో ఈ వంటకాలు వద్దు..

ఆరోగ్యంగా ఉండేందుకు సరైన ఆహారం తీసుకోవాలి. ఇంట్లో వండుకునే ఈ ఆహారం నాణ్యమనదిగా ఉండేలా చూసుకోవాలి. ఒకప్పుడు మట్టి పాత్రల్లో అన్నం, కూరతో పాటు వివిధ రకాల వంటలు చేసుకునేవారు.వీటిలో వండిన వాటిని తిని ఎంతో ఆరోగ్యంగా ఉన్నారు. రాను రాను పాత్రల వాడకం మారిపోయింది. ప్రస్తుతం స్టీల్ ఎక్కువగా వాడుతున్నారు. అయితే కొన్ని వంటకాల కోసం ప్రత్యేకంగా ఐరన్ పాత్రలను యూజ్ చేస్తున్నాయి. ఎక్కువగా స్పైసీ ఫుడ్ తో పాటు ఫ్రై ఫుడ్ చేసుకోవడానికి ఐరన్ కడాయిని వాడుతుంటారు. ఇందులో వండిన వాటిని తినడం వల్ల మేలు జరుగుతుంది. కానీ కొన్ని వంటకాలు మాత్రం అంత ప్రయోజనం కాదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఐరన్ కడాయిలో చేసిన వంటలు తినడం వల్ల శరీరానికి పోషకాలు అందుతాయి. అందువల్ల చాలా మంది వీటికి ప్రాధాన్యత ఇస్తారు. కానీ కొన్ని వంటలు మాత్రం ప్రయోజనానికి బదులు నష్టాన్ని చేకూరుస్తాయి. వాటిలో అన్నం ఒకటి. అన్నంను ఐరన్ కడాయిలో వండడం వల్ల దీని నేచురాలిటీ కోల్పోతుంది. అలాగే ఇందులో ఉండే పోషకాలు కోల్పోతాయి. అంతేకాకుండా అన్నం రుచి మారుతుంది. ఐరన్ కడాయిలో టామోటా లేకుండా చూసుకోవాలి. టమాటాలో యాసిడ్ నేచుర్ ఎక్కువగా ఉంటుంది. దీనిని ఐరన్ కడాయిలో వండడం వల్ల కర్రీ రుచి మారిపోతుంది. బీట్ రూట్ ఆరోగ్యానికి ఎంతో మేలు. దీనిని నేరుగా తినొచ్చు. కర్రీగా వండుకోవచ్చు. అయితే బీట్ రూట్ ను ఐరన్ కడాయిలో వండొద్దు. బీట్ రూట్ లో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. దీనిని ఐరన్ కడాయిలో వండడం వల్ల రియాక్టయి రంగు మారిపోతుంది. నేటికాలంలో పాస్తా తినడం ఫ్యాషన్ గా మారింది. అయితే దీనిని ఐరన్ కడాయిలో వండడం వల్ల రియాక్టయి టేస్ట్ కోల్పోతుంది. చేపల్లో ఐరన్ తో పాటు యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. దీనిని ఐరన్ కడాయిలో వండడం వల్ల కడాయికి అతుక్కుపోతాయి. శనగపిండి, పెరుగుతో కలిపి కదిని తయారు చేస్తారు. ఇది ఆరోగ్యానికి ఎంతో మంచిది. దీనిని ఐరన్ పాత్రలో చేయడం వల్ల రుచిని కోల్పోతుంది. ఆకుకూరల్లో ఆక్సాలిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. దీనిని ఐరన్ కడాయిలో వండడం వల్ రియాక్టయి రుచి మారుతుంది. దీంతో నిరాశ చెందుతారు. నిమ్మకాయలతో సంబంధం ఉన్న పులిహోర వంటి పదార్థాలు సైతం ఐరన్ కడాయిలో చేయడం మానుకోవాలి. నిమ్మలో ఉండే గుణాలు ఐరన్ తో రియాక్టయి టేస్ట్ మారుతుంది.

# గోర్లు పెంచుతున్నారా?

అమ్మాయిలకు గోర్లు పెంచుకోవాలి అని చాలా కోరికగా ఉంటుంది. ఈ ఇష్టం అబ్బాయిలకు కూడా ఉంటుంది. కొందరు ఒక వేలుకు అయినా పెంచుకుంటారు. చిటికెన వేలికి గోరును పెంచే అలవాటు ఎక్కువ మందిలో ఉంటుంది. ఇక అమ్మాయిలు పొడవు గోర్ల కోసం బ్యూటీ పార్లర్ లో ఎక్కువ ఖర్చు కూడా చేస్తున్నారు. గోర్ల పై పరిశోధనలు చేసిన శాస్త్రజ్ఞులు విస్తుపోయే విషయాలను తెలియజేశారు. అయితే మనిషి గోర్లలో 32 కంటే ఎక్కువ బ్యాక్టీరియాలు, 28 కంటే ఎక్కువ ఫంగస్ లు ఉంటాయట.పొడవాటి గోర్లలో స్టాఫ్ ఆరియస్ అనే బ్యాక్టీరియా ఉంటుందని అమెరికన్ యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ డీసీ కి చెందిన శాస్తవేత్తలు కనుగొన్నారు. దీని వల్ల చర్మ సంబంధ వ్యాధులు కూడా వస్తాయట. ఈ బ్యాక్టీరియాలు కేవలం గోరు కిందనే ఉంటాయట కూడా. ఇవి పెద్దగా హాని చేయవు కానీ.. రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారిలో, గాయాలు అయిన వారికి మాత్రం తీవ్రమైన ప్రభావం చూపే ఆస్కారం ఉంటుంది అన్నారు. కొన్ని సార్లు బ్యాక్టీరియా వల్ల గోర్లలో



చీము కారడం, రంగు మారడం వంటివి కనిపిస్తే ప్రమాదం అని గుర్తు పెట్టుకోండి. ఈ సమస్య నుంచి బయటపడాలి అంటే గోర్లను శుభ్రంగా ఉంచుకోవాలి. గోర్లను శుభ్రంగా ఉంచుకోవడం కోసం ప్రతి రోజు సబ్బు తో రెండు సార్లు అయినా క్లీన్ చేసుకోవాలి. దీని వల్ల బ్యాక్టీరియా చేతుల్లోకి చేరకుండా ఉంటుందట. పొడవాటి గోర్లు పెంచుకోవడం ఇష్టమే అయినా క్రిముల విషయంలో జాగ్రత్త పాటించడం ముఖ్యం. ఇక అమ్మాయిలు గోర్ల రంగు వేస్తుంటే ముందుగానే క్లీన్ చేసుకోండి. మరి ఇంకెందుకు టెన్షన్ మీ గోర్లను నీట్ గా ఉంచుకుని అందంగా ఉండే వేళ్లను సొంతం చేసుకోండి.

# నల్లమచ్చలు ఉన్న అరటి పండ్లు విషపూరితమా?

అరటి పండును ఇష్టపడని వారు ఎవరు ఉంటారు చెప్పండి. తియ్యగా కాస్త తక్కువ ధరలో లభించే ఈ అరటి పండుకు ఫ్యాన్స్ కూడా ఎక్కువే. మరి ఈ అరటిపండుతో ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో తెలిస్తే అసలు వదలరు.ఇందులో ఉండే పీచు పదార్థం, పోషకాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే ఈ అరటి పండ్లు ఎన్నో రకాలుగా ఉంటాయట. ఇదిలా ఉంటే పచ్చటి అరటి పండు మీద రవ్వంత నల్లటి మచ్చ ఉంటే తినవద్దు అంటారు. ఇది శరీరానికి హాని చేస్తుంది అని తెలుపుతారు.నిజంగానే ఈ మచ్చలు ఉన్న అరటి పండ్లను తినవద్దా? సహజ పోషకాలకు నిలువ అయిన అరటి పండ్లు త్వరగా అరుగుతాయి కూడా. అయితే ఎంత మాగితే అంత మచ్చలు పడతాయట ఈ పండ్ల మీద. అంతేకానీ ఇవి కుళ్లినవి, పనికి రానివి కావు అని తీసిపారేయకండి అంటున్నారు కొందరు. కేవలం ఎక్కువ మాగడం వల్ల మాత్రమే అరటిపండ్లపై మచ్చలు వస్తాయట. అవి హాని కలిగించేవి కావు. అరటి పండ్ల మీద ఏర్పడే నల్లని మచ్చలు టీఎన్ఎఫ్ ఫ్యాక్టరీ ని సూచిస్తాయట. అంటే ట్యూమర్ నికోటిన్ ఫ్యాక్టర్ అని చెబుతారు. ఇవి రక్తంలోని క్యాన్సర్ కణాలను నియంత్రించడంలో తోడ్పడతాయి. అయితే



బాగా మక్కిన అరటిపండ్లలో చాలా ఆక్సిడెంట్లు ఉంటాయి అంటున్నారు నిపుణులు. ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయట. అంతేకాదు ఎన్నో రకాల బ్యాక్టీరియాతో పోరాడే శక్తిని కూడా అందిస్తాయట. అరటి పండ్లు జీర్ణక్రియను వేగవంతం చేస్తూ పేగులను శుద్ది చేయడంలో కూడా సహాయం చేస్తాయి. ఇందులో ఉండే పీచు పదార్థం వల్ల మలబద్ధకం సమస్య దూరం అవుతుంది. పొటాషియం, విటమిన్ సి, విటమిన్ బీ6, మెగ్నీషియం, మాంగనీసు, రాగి, బయోటిన్ వంటివి అరటిపండ్లలో పుష్కలంగా దొరుకుతాయి. మరి ఇంకెందుకు ఆలస్యం ఎన్నో ప్రయోజనాలు చేకూర్చే అరటిపండును తినేసేయండి.



# ఎండు కొబ్బరి అద్భుతమైన ప్రయోజనాలు

కొబ్బరి వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కూడా ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. అయితే కొందరు పచ్చి కొబ్బరి తింటే మరి కొందరు ఎండుకొబ్బరి తింటూ ఉంటారు.మీకు తెలుసా ఎండు కొబ్బరి వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి. ఎండు కొబ్బరి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అంతేకాకుండా ప్రతిరోజు ఎండు కొబ్బరిని తినవచ్చు. మరి ఎండు కొబ్బరి వల్ల ఇంకా ఏ ఏ ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఎండుకొబ్బరిలో ప్రొటీన్లు, విటమిన్లు, ఐరన్, కాల్షియం, మాంగనీస్, సెలీనియం, కాపర్, ఫాస్పరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి మూలకాలు ఉంటాయి. అంతే కాకుండా ఎండు కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు కూడా ఉన్నాయి. ఎండు కొబ్బరి తినడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు లభిస్తుండగా, ఏదైనా తీపి లేదా కూరగాయలలో ఎండు కొబ్బరిని కలుపుకుంటే, దాని రుచి మరింత పెరుగుతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. అనేక ఇతర వ్యాధులు కూడా నయమవుతాయి. ఇందులో ఉండే గుణాలు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా శరీరంలోని కొలెస్ట్రాల్ ను కూడా సులభంగా తగ్గిస్తాయి. కాబట్టి తరచుగా అనారోగ్య సమస్యలతో బాధపడేవారు తప్పకుండా ఎండుకొబ్బరిని ఆహారంలో తీసుకోవాలి. ఎండు కొబ్బరి తినడం వల్ల మన మెదడుకు పదును పెట్టడంతోపాటు జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అదే సమయంలో మన హృదయాన్ని బలపరుస్తుంది. కొబ్బరిని పొడి లేదా తడి రూపంలో తినడం వల్ల మన జుట్టుకు చాలా మేలు జరుగుతుంది. ఎండు కొబ్బరిని తినడం వల్ల మన జుట్టు రాలడం ఆగిపోతుంది. క్రమంగా కొత్త జుట్టు పెరిగేలా చేస్తుంది. పైగా మీ కేశాలు నల్లటి రంగులో నిగనిగలాడుతుంది. అంతేకాదు ఎముకలకు కూడా మేలు చేస్తుంది. ఎండు కొబ్బరి తినడం వల్ల మన ఎముకలకు బలం చేకూరడంతో పాటు వాటిలోని పగుళ్ల శబ్దం కూడా ఆగుతుంది. ఎండు కొబ్బరి తినడం తలనొప్పితో బాధపడే వారికి చాలా మేలు చేస్తుంది. ఎండు కొబ్బరి తింటే మన శరీరానికి బలం చేకూరుతుంది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : పొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# ఇండిగో బంపర్ ఆఫర్

- రూ.1,499 ధరకే విమాన ప్రయాణం...
- 'మాన్‌సూన్ సేల్'ను ప్రకటించిన ఇండిగో
- జూలై 15 నుండి జూలై 18 వరకు సేల్
- జూలై 22 నుంచి సెప్టెంబర్ 21 మధ్య ప్రయాణించేందుకు అవకాశం





ఇండిగో ఎయిర్‌లైన్స్ తమ ప్రయాణికుల కోసం ప్రత్యేక 'మాన్‌సూన్ సేల్'ను ప్రకటించింది. ఈ సేల్ జూలై 15 నుండి జూలై 18 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ ఆఫర్ కింద కొనుగోలు చేసిన టిక్కెట్లపై జూలై 22 నుంచి సెప్టెంబర్ 21 మధ్య ప్రయాణించవచ్చు. ఈ మాన్‌సూన్ సేల్‌లో భాగంగా, దేశీయ విమానయాన టిక్కెట్లు రూ. 1,499 నుండి ప్రారంభమవుతుండగా, అంతర్జాతీయ విమానయాన టిక్కెట్లు రూ. 4,399 నుండి లభిస్తాయి. ఇండిగో ఈ ఆఫర్‌ను ప్రయాణికులకు తక్కువ ధరలలో తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ఒక సువర్ణావకాశంగా ప్రకటించింది. టిక్కెట్లతో పాటు, ఇండిగో అనేక ఇతర ఆకర్షణీయమైన ఆఫర్లను కూడా అందించింది. ప్రయాణికులు అదనపు లెగ్‌రూమ్ మరియు సౌకర్యం కోసం 'ఇండిగో స్ట్రెచ్'ను రూ. 9,999 నుండి అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. ఇది సుదీర్ఘ ప్రయాణాలలో ప్రయాణికులకు మరింత సౌకర్యాన్ని అందిస్తుంది. ఇంకా, డొమెస్టిక్ మరియు అంతర్జాతీయ ప్రయాణాలకు ప్రీపెయిడ్ అదనపు లగేజీపై 50 శాతం వరకు తగ్గింపు లభిస్తుంది. ఎంపిక చేసిన మార్గాల్లో 'ఫాస్ట్ ఫార్వర్డ్' సేవపై 50 శాతం వరకు తగ్గింపును పొందవచ్చు. ప్రయాణికులు తమకు నచ్చిన సీటును రూ. 99 (అదనంగా) నుంచి ఎంచుకునే అవకాశం కూడా ఉంది. దేశీయ విమానాల్లో అదనపు లెగ్‌రూమ్ కలిగిన ఎక్స్‌ఎల్ సీట్లు రూ. 500 (అదనంగా) నుంచి అందుబాటులో ఉన్నాయి. ప్రయాణ ప్రణాళికలలో మార్పులు సంభవించినట్లయితే, 'జీరో క్యాన్సిలేషన్ ప్లాన్'ను రూ. 299 నుంచి కొనుగోలు చేయవచ్చు, ఇది ప్రయాణికులకు రద్దు ఛార్జీల నుంచి ఉపశమనం కల్పిస్తుంది. అదనంగా, ఎంపిక చేసిన దేశీయ మరియు అంతర్జాతీయ మార్గాల్లో '6% ప్రైమ్' మరియు ఈ ఆఫర్లు ఇండిగో వెబ్‌సైట్, మొబైల్ యాప్, ఎయిర్‌పోర్ట్ టిక్కెట్ కార్యాలయాలు మరియు కాల్ సెంటర్ల ద్వారా బుక్ చేసుకోవచ్చు. ఇండిగో ఈ మాన్‌సూన్ సేల్‌తో ప్రయాణికులకు తక్కువ ఖర్చుతో కూడిన మరియు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# అంతరిక్షం నుంచి కాలిఫోర్నియాలో ల్యాండ్ అయిన శుభాంశు శుక్లా!

- శుభాంశుతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములతో కూడిన వ్యోమనౌక
- 22 గంటల సుదీర్ఘ ప్రయాణం తర్వాత భూమిపైకి చేరిన నౌక
- ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు వ్యోమగాములు

భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములు సురక్షితంగా భూమికి చేరుకున్నారు. వీరు అంతరిక్షంలో 18 రోజులు గడిపిన అనంతరం 22 గంటల సుదీర్ఘ ప్రయాణం చేసి భూమిపై దిగారు. కాలిఫోర్నియా సమీపంలోని సముద్రంలో నలుగురు వ్యోమగాములతో కూడిన వ్యోమనౌక దిగింది. వారిని ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించనున్నారు. భారత కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు వారు భూమిని చేరారు. జూన్ 25న అంతరిక్షంలోకి వెళ్లిన శుభాంశు బృందం అక్కడ పలు కీలక పరిశోధనలు నిర్వహించింది. ఈ 18 రోజుల్లో వీరు దాదాపు 96.5 లక్షల కిలోమీటర్లు ప్రయాణించారు. శుభాంశు శుక్లా 60కి పైగా శాస్త్రీయ పరిశోధనల్లో పాల్గొన్నారు. అంతరిక్షంలో ఉన్న సమయంలో ఈ బృందం 230 సూర్యోదయాలను చూసింది.








# రాహుల్ ప్రధాని అవుతాడని మీకు తెలుసా.. పిటిషనర్‌పై ముంబై హైకోర్టు ఆగ్రహం

- వీరసావర్కర్‌కు వ్యతిరేకంగా రాహుల్ చేసిన వ్యాఖ్యలపై పిటిషన్
- తన పిటిషన్ రాహుల్ గాంధీ చదివేలా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టును కోరిన పిటిషనర్
- రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు పెట్టేందుకు న్యాయపరమైన అవకాశం ఉందన్న హైకోర్టు



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని మాకు తెలియదు, మీకేమైనా తెలుసా? అని పిటిషనర్‌ను బాంబే హైకోర్టు ప్రశ్నించింది. వీర సావర్కర్‌పై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ఒక వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. రాహుల్ గాంధీ తన పిటిషన్ కాపీని చదవాలనే ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ బాంబై హైకోర్టును కోరారు. అయితే, మీ పిటిషన్‌ను చదవమని రాహుల్ గాంధీని ఎలా బలవంతం చేస్తారని హైకోర్టు పిటిషనర్‌ను ప్రశ్నించింది. ప్రతిపక్షంలో ఉన్న రాహుల్ గాంధీ గందరగోళం సృష్టిస్తున్నారని, ఒకవేళ ఆయన ప్రధానమంత్రి అయితే విధ్వంసం సష్టిస్తారని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన హైకోర్టు, ఆయన ప్రధాని అవుతారని మీకు తెలుసా అంటూ ప్రశ్నించింది. అదే సమయంలో, రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు పెట్టేందుకు పిటిషనర్‌కు న్యాయపరమైన అవకాశం ఉందని పేర్కొంది. ఈ అంశంపై సావర్కర్ మనవడు పుణే కోర్టును ఆశ్రయించగా, అక్కడ దీనిపై విచారణ జరుగుతుందని న్యాయస్థానం గుర్తు చేసింది. దీనిపై సుప్రీంకోర్టులో కూడా విచారణ జరిగిందని, అక్కడ ఆ పిటిషన్‌ను కొట్టివేశారని తెలిపింది. 2022లో మహారాష్ట్రలో రాహుల్ గాంధీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, సావర్కర్ బ్రిటిష్ సేవకుడని ఆరోపించారు. బ్రిటిష్ నుంచి పెన్షన్ కూడా తీసుకున్నారని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో దుమారం రేపాయి. దీంతో సావర్కర్ మనవడు పుణే కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, విచారణ కొనసాగుతోంది.



# మరణశిక్షను వాయిదా వేసిన యెమెన్

- నిమిష కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సాయం చేస్తోందన్న విదేశాంగ శాఖ
- పరస్పర అంగీకారానికి వచ్చి కేసును పరిష్కరించుకునేలా సమయం ఇచ్చేలా ప్రయత్నాలు చేసిన ప్రభుత్వం



నిమిష ప్రియ మరణశిక్షను యెమెన్ అధికారులు వాయిదా వేశారు. తనను వేధిస్తున్న వ్యక్తిని హత్య చేసినందుకు గాను కేరళకు చెందిన ఈ నర్సుకు యెమెన్ అధికారులు ఉరిశిక్ష విధించారు. నేడు ఈ శిక్షను అమలు చేయాల్సి ఉండగా, భారత అధికారులు యెమెన్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఆమె మరణశిక్ష అమలును యెమెన్ వాయిదా వేసినట్లు భారత విదేశాంగ వర్గాలు వెల్లడిరచాయి. నిమిష ప్రియ ఉరిశిక్షను ఆపడానికి భారత ప్రభుత్వం తన పరిధిలో సంప్రదింపులు జరిపింది. ఈ విషయంలో భారత ప్రభుత్వం నిమిష కుటుంబానికి అవసరమైన సహాయాన్ని అందిస్తోంది. మృతుడి కుటుంబంతో నిమిష ప్రియ కుటుంబం చర్చల కోసం మరింత గడువు కావాలని భారత్ బలంగా కోరింది. ఈ నేపథ్యంలో చివరి నిమిషంలో మరణశిక్ష అమలు వాయిదా పడిరది. ఈ కేసు మొదలైనప్పటి నుంచి నిమిష ప్రియకు అన్ని విధాలా సాయం చేసేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉందని విదేశాంగ శాఖ వర్గాలు తెలిపాయి. నిమిష కుటుంబం, బాధిత కుటుంబం పరస్పర అంగీకారానికి వచ్చి కేసును పరిష్కరించుకునేలా కొంత సమయం ఇచ్చేందుకు ప్రయత్నాలు చేసినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్ కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులు జరిపినట్లు తెలిపింది. ఈ క్రమంలోనే మరణశిక్ష వాయిదా పడినట్లు పేర్కొంది.

# రాజస్థాన్‌లో కుండపోత వర్షాలు

12 మంది మృతి.. నిలిచిపోయిన రైళ్లు..!



ఉత్తరాది రాష్ట్రం రాజస్థాన్ ను కుండపోత వర్షాలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కోటా సహా పలు జిల్లాల్లో ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. కోటా, పాలి, జాలోర్ ధోల్పూర్ జిల్లాలో ఈ వర్షాలు తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలవల్ల చోటుచేసుకున్న వేర్వేరు ఘటనల్లో మొత్తం 12 మంది ప్రాణాలు కోల్పోయారు. లోతట్టు ప్రాంతాల్లో ట్రాక్‌లపై వరదనీరు నిలవడంవల్ల రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. జోధ్‌పూర్ జిల్లాలో కరెంట్ షాక్ తగిలి వేర్వేరు ఘటనల్లో ఒక రైతు, ఒక ఎలక్ట్రిసిటీ లైన్‌మాన్ ప్రాణాలు కోల్పోయారు. పాలీ జిల్లాలో భారీ వర్షాలవల్ల నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దాంతో మంగళవారం జిల్లాలోని పాఠశాలలకు సెలవు ప్రకటించారు. జాలోర్, జోధ్‌పూర్ జిల్లాల్లో ట్రాక్‌లపై వరదనీరు నిలువడంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడిరది. పలు రైళ్ల వేళల్లో మార్పులు చేశారు. కోటా జిల్లాలో చంబల్ రివర్ ఉప్పొంగి లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. చంబల్ నదిలో చేపల వేటకు వెళ్లిన ఏడుగురు జాలర్లు ప్రవాహంలో కొట్టుకుపోయారు. రాన్‌పూర్‌లో స్కూటీపై వెళ్తున్న ఓ విద్యార్థిని రోడ్డుపైకి వచ్చిన వరదలో జారిపడి కొంతదూరం కొట్టుకుపోయింది. ఎస్డీఆర్ఎఫ్ బలగాలు ఆమెను బయటికి తీసుకొచ్చినప్పటికీ ప్రాణాలు కాపాడలేకపోయారు. చంబల్ నదిలో చేపల వేటకు వెళ్లిన ఏడుగురు జాలర్లు ప్రవాహంలో కొట్టుకుపోయారు. రాన్‌పూర్‌లో స్కూటీపై వెళ్తున్న ఓ విద్యార్థిని రోడ్డుపైకి వచ్చిన వరదలో జారిపడి కొంతదూరం కొట్టుకుపోయింది. ఎస్డీఆర్ఎఫ్ బలగాలు ఆమెను బయటికి తీసుకొచ్చినప్పటికీ ప్రాణాలు కాపాడలేకపోయారు.ధోల్‌పూర్ జిల్లాలోని నారిపుర, సంత్‌నగర్ ఏరియాల్లో వరద ప్రవాహానికి రోడ్లు తెగిపోయాయి. ఇద్దరు బైకర్‌లు ప్రవాహంలో కొట్టుకుపోయారు.



## శుభాన్షు శుక్లాను అభినందించిన ప్రధాని మోదీ!

అంతరిక్షం నుంచి భూమికి తిరిగి వచ్చిన గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాను ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించిన భారతదేశపు మొట్టమొదటి వ్యోమగామిగా శుభాన్షు శుక్లా కొత్త చరిత్ర సృష్టించాడు. తన అంకితభావం, ధైర్యం మార్గదర్శక స్ఫూర్తి ద్వారా బిలియన్ల కలలను నిజం చేశారు. ఇది భారత మానవ అంతరిక్ష విమాన మిషన్ గగన్‌యాన్ వైపు మరో మైలురాయిని సూచిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రధాని ఎక్స్ వేదికగా తన అధికారిక అకౌంట్‌లో పోస్ట్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాన్షు శుక్లాను అభినందిస్తూ.. ''చారిత్రాత్మక మిషన్ నుండి భూమికి తిరిగి వస్తున్న గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాను యావత్ దేశంతో పాటు నేను స్వాగతిస్తున్నాను. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించిన భారతదేశపు మొట్టమొదటి వ్యోమగామిగా, ఆయన తన అంకితభావం, ధైర్యం మరియు మార్గదర్శక స్ఫూర్తి ద్వారా బిలియన్ల కలలను ప్రేరేపించారు. ఇది మన స్వంత మానవ అంతరిక్ష విమాన మిషన్ గగన్‌యాన్ వైపు మరో మైలురాయిని సూచిస్తుంది'' అని అన్నారు.

# బంగ్లాదేశీయులను వెనక్కి నెట్టనుంది

దేశవ్యాప్తంగా జరిగే కార్యక్రమంలో భాగంగా అక్రమ ప్రవేశదారులపై దాడులు ముమ్మరం చేయబడతాయి.



(ఛత్తీస్‌గఢ్) దేశవ్యాప్తంగా అక్రమంగా ప్రవేశించే వారిపై చేపట్టిన చర్యలో భాగంగా, ఛత్తీస్‌గఢ్ పోలీసులు మొత్తం 30 మంది బంగ్లాదేశీయులను అరెస్టు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీసు చర్యను ముమ్మరం చేస్తున్నారు మరియు అదే సమయంలో పట్టుబడిన అక్రమ బంగ్లాదేశీయులను ఈరోజు బహిష్కరించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీసు వర్గాల నుండి అందిన సమాచారం ప్రకారం, రాష్ట్రంలో నిర్వహించిన దాడులు మరియు గుర్తింపు ప్రక్రియ తర్వాత, ఇప్పటి వరకు 30 మందిని బంగ్లాదేశ్ పౌరులుగా పోలీసులు గుర్తించారు. వారిని బంగ్లాదేశ్‌కు పంపే ప్రక్రియ జరుగుతోంది. సమాచారం ప్రకారం, రాయ్‌పూర్ పోలీసులు ఈ వ్యక్తులందరినీ సరిహద్దు భద్రతా దళానికి అప్పగిస్తారు. ఆ తర్వాత సరిహద్దు భద్రతా దళం వారిని ఇండోబంగ్లాదేశ్ సరిహద్దులోని కొన్ని ప్రదేశాల నుండి బంగ్లాదేశ్‌కు అప్పగిస్తుంది. అరెస్టు చేసిన బంగ్లాదేశీయులందరినీ నిర్బంధంలో ఉంచినట్లు పోలీసు అధికారులు తెలిపారు. సమాచారం ప్రకారం, వారిని వైమానిక మార్గం ద్వారా బంగ్లాదేశ్ సరిహద్దులోని ఏదైనా యూనిట్‌కు పంపుతామని తెలిపారు. సరిహద్దు భద్రతా దళం వారిని అప్పగించడానికి లేదా వెనక్కి నెట్టడానికి ఏర్పాట్లు చేస్తుంది. రాయ్‌పూర్ వెస్ట్‌కు చెందిన దౌలత్ రామ్ పోర్టే ఈటీవీ భారత్‌తో మాట్లాడుతూ, అరెస్టు చేయబడిన బంగ్లాదేశీయులందరినీ బంగ్లాదేశ్‌కు పంపనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఈ చర్య తీసుకుంటున్నారు. ఇప్పటి వరకు పట్టుబడిన బంగ్లాదేశీయులందరిపై చట్టపరమైన నిబంధనల ప్రకారం విచారణ జరుపుతున్నారు.

# మేము ఒక పెద్ద సమస్యను పరిష్కరించాము

- అణు యుద్ధం జరిగి ఉండేది
- భారత్-పాకిస్తాన్ వివాదాన్ని తాను 'పరిష్కరించానని' ట్రంప్ పునరుద్ఘాటించారు.



**న్యూఢిల్లీ:** ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారత్‌పాకిస్తాన్ వివాదం పెరగడాన్ని తాను ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పేర్కొన్నారు. దక్షిణాసియాలోని రెండు పొరుగు దేశాలు అణు యుద్ధం అంచున ఉన్నాయని ట్రంప్ పేర్కొన్నారు, కానీ అమెరికా శాంతి పిలుపును పాటించారు. ''యుద్ధాలను పరిష్కరించడంలో మేము చాలా విజయవంతమయ్యాము, భారతదేశం, పాకిస్తాన్... భారతదేశం, మార్గం ద్వారా, పాకిస్తాన్ మరో వారంలో అణు యుద్ధం అయ్యేది, ఆ విధంగా జరుగుతోంది. ఇది చాలా దారుణంగా జరుగుతోంది'' అని ట్రంప్ నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టేతో జరిగిన సమావేశంలో అన్నారు. వాణిజ్యాన్ని పరపతిగా ఉపయోగించుకునే తన వ్యూహాన్ని ఆయన ఎత్తి చూపుతూ, ''మేము దానిని వాణిజ్యం ద్వారా చేసాము. మీరు ఈ విషయాన్ని పరిష్కరించే వరకు మేము వాణిజ్యం గురించి మీతో మాట్లాడబోమని నేను చెప్పాను, మరియు వారు అలా చేసారు.'' జూన్‌లో ట్రంప్ ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడుతూ, ''మీకు తెలుసా, నేను ప్రజలు మాట్లాడని పని చేశాను, మరియు నేను పెద్దగా మాట్లాడను, కానీ మేము ఒక పెద్ద సమస్యను పరిష్కరించాము, భారతదేశం మరియు పాకిస్తాన్‌తో సంభావ్యంగా అణు సమస్య.'' ''నేను పాకిస్తాన్‌తో మాట్లాడాను, నేను భారతదేశంతో మాట్లాడాను, వారికి నిజంగా గొప్ప నాయకులు ఉన్నారు, కానీ వారు దానిని లక్ష్యంగా చేసుకుంటున్నారు మరియు వారు దానిని అణ్వస్త్రంగా ఉపయోగించుకోవచ్చు'' అని ఆయన అన్నారు.

ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై ఖచ్చితమైన దాడుల తర్వాత ఇస్లామాబాద్ దురాక్రమణకు న్యూఢిల్లీ సమర్థవంతంగా స్పందించిన తర్వాత, భారతదేశం మరియు పాకిస్తాన్ మధ్య శత్రుత్వాన్ని ఆపినందుకు ట్రంప్ పదే పదే ప్రశంసలు అందుకున్నారు.

మీకు తెలిసినట్లుగా, జమ్మూ కాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతానికి సంబంధించిన ఏవైనా సమస్యలను భారతదేశం మరియు పాకిస్తాన్ ద్వైపాక్షికంగా పరిష్కరించుకోవాలనేది మాకు చాలా కాలంగా జాతీయ వైఖరి. ఆ పేర్కొన్న విధానం మారలేదు. మీకు తెలిసినట్లుగా, పాకిస్తాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించిన భారత భూభాగాన్ని వదిలివేయడం అనేది పరిష్కరించబడని విషయం'' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది.



## మహిళల చెస్ ప్రపంచకప్ ప్రిక్వార్టర్స్‌లో హంపి, దివ్య

ప్రతిష్టాత్మక మహిళల చెస్ ప్రపంచకప్‌లో భారత గ్రాండ్‌మాస్టర్లు కోనేరు హంపి, దివ్యా దేశ్‌ముఖ్ ప్రిక్వార్టర్స్‌లోకి ప్రవేశించారు. తద్వారా క్యాండిడేట్స్ టోర్నీ అర్హత మరింత చేరవయ్యారు. సోమవారం జరిగిన పోరులో హంపి 44 ఎత్తుల్లో పోలండ్‌కు చెందిన క్లాడియా కులోన్‌పై అద్భుత విజయం సాధించింది. నల్లపావులతో బరిలోకి దిగిన హంపి.. ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. పోలాండ్ ప్లేయర్ తప్పిదాన్ని తనకు అనుకూలంగా మలుచుకుంటూ హంపి గెలిచి ముందంజ వేసింది. గేమ్ 32వ ఎత్తులో కులోన్ వైట్ పాన్‌ను జీ5లోకి ఎత్తు వేయడం ద్వారా హంపికి అవకాశం కల్పించింది. ప్రిక్వార్టర్స్‌లో అలెగ్జాండ్రా కొస్తెనుక్ లేదా మెరీ అర్బాడ్జ్‌తో హంపి తలపడుతుంది. మరోవైపు తీయోడెరా ఇంజాక్(సెర్బియా)తో పోరును దివ్యాదేశ్‌ముఖ్ డ్రా చేసుకుంది. కత్రెయనా లాగ్నో చేతిలో వంతికా అగర్వాల్ ఓటమిపాలైంది. హారికా ద్రోణవల్లి, వైశాలి తమ ప్రత్యర్థులతో గేమ్‌లను డ్రా చేసుకున్నారు.

# ఉత్కంఠ పోరులో.. పోరాడి ఓడిన భారత్

- రెండో ఇన్నింగ్స్‌లో 170 ఆలౌట్
- 22 పరుగులతో ఇంగ్లండ్ విజయం



ఆహా.. ఇది కదా టెస్టు క్రికెట్ మజా అంటే.. టీ20 జోరులో ఐదు రోజుల ఆటను బోరింగ్‌గా ఫీలయ్యే నేటి తరానికి విఖ్యాత లార్డ్స్ మైదానంలో భారత్ సాగించిన పోరాటాన్ని చూపాల్సిందే.. జడేజా అజేయ అర్ధసెంచరీ : ఆహా.. ఇది కదా టెస్టు క్రికెట్ మజా అంటే.. టీ20 జోరులో ఐదు రోజుల ఆటను బోరింగ్‌గా ఫీలయ్యే నేటి తరానికి విఖ్యాత లార్డ్స్ మైదానంలో భారత్ సాగించిన పోరాటాన్ని చూపాల్సిందే.. 193 పరుగుల ఛేదనలో 112 రన్స్‌కే 8 వికెట్లు కోల్పోయిన గడ్డు స్థితిలో జడేజా వీరోచితంగా నిలబడిన తీరు అపూర్వం. మరో ఎండ్‌లో బుమ్రా, సిరాజ్ ఏపాటి క్రీజులో నిలుస్తారులే అని అంతా భావించినా.. చక్కటి వ్యూహంతో జడేజా వీరి అండతోనే భారత్ పోరాటాన్ని మరో 35 ఓవర్లపాటు కొనసాగించి టెస్టుపై ఆశలు రేపాడు. కానీ ఆఖరి సెషన్ ఆరంభంలో విజయానికి 22 పరుగుల దూరంలో భారత్ అద్వితీయ సమరానికి చెక్ పడిరది. తొలి సెషన్‌లో నాలుగు కీలక వికెట్లతో దెబ్బతీసి పైచేయి సాధించిన ఇంగ్లండ్ చివరికి మూడో టెస్టును దక్కించుకుంది.

ఇంగ్లండ్‌తో ఉత్కంఠ భరితంగా ముగిసిన మూడో టెస్టులో టీమిండియా పోరాటం ఫలితాన్నివ్వలేదు. టెయిలెండర్ల అండతో విజయం కోసం పట్టు వదలకుండా ప్రయత్నించినా దురదృష్టం వెంటాడిరది. ఫలితంగా 193 పరుగుల ఛేదన కోసం బరిలోకి దిగిన గిల్ సేన ఆదివారం చివరి రోజు రెండో ఇన్నింగ్స్‌లో 170 పరుగులకు ఆలౌటైంది. దీంతో 22 పరుగుల తేడాతో గట్టెక్కిన ఇంగ్లండ్ ఐదు టెస్టుల సిరీసలో 21తో ఆధిక్యం సాధించింది. జడేజా (181 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌తో 61 నాటౌట్), రాహుల్ (39) మాత్రమే రాణించారు. స్టోక్స్, ఆర్చర్‌లకు మూడేసి, కార్స్‌కు రెండు వికెట్లు దక్కాయి.ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 387, భారత్ 387 పరుగులు సాధించగా.. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 192 రన్స్ చేసింది. స్టోక్స్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు.

వణికించిన ఆర్చర్ : 58/4 ఓవర్‌నైట్ స్కోరుతో ఆఖరి రోజు ఛేదన ఆరంభించిన భారత జట్టు రాహుల్, పంత్ (9) బ్యాటింగ్‌పైనే ఆశలు పెట్టుకుంది. కానీ విజయం కోసం మరో 135 పరుగులు కావాల్సి ఉండగా, అటు ఇంగ్లండ్ పేసర్ల సవాల్‌ను వీరితోపాటు ఇతర బ్యాటర్లు కూడా సరిగ్గా ఎదుర్కోలేకపోయారు. ఫలితంగా తొలి సెషన్ ముగిసే సరికి 112/8 స్కోరుతో పీకల్లోతు కష్టాల్లో పడిరది. రాహుల్, పంత్ క్రీజులో నిలిస్తే గెలుపు సులువే అని అంతా భావించారు. కానీ ఈ జోడీ 18 బంతుల తేడాతో పెవిలియన్‌కు చేరింది. వేలి నొప్పితో బాధపడుతున్న పంత్.. ఆర్చర్ పేస్‌ను ఆడేందుకు ఇబ్బందిపడ్డాడు. అయితే తన ఓవర్లలోనే రెండు ఫోర్లు బాదినా ఓ అద్భుత బంతికి బౌల్డయ్యాడు. ఇక కాసేపటికే కీలక రాహుల్‌ను స్టోక్స్ ఎల్బీ చేయగా, తర్వాతి ఓవర్‌లో సుందర్‌ను సూపర్ రిటర్న్ క్యాచ్‌తో ఆర్చర్ అవుట్ చేశాడు. ఇలా తొలి గంట ఆటలోనే మూడు వికెట్లు కోల్పోయి 82/7 స్కోరుతో నిలిచింది. ఈ స్థితిలో చివరి స్పెషలిస్ట్ బ్యాటర్లు జడేజానితీశ్ పట్టు వదలకుండా క్రీజులో నిలిచి బౌలర్లను విసిగించారు. చివరి ఓవర్‌లో నితీశ్‌ను పేసర్ వోక్స్ అవుట్ చేయడంతో 112/8తో జట్టు బ్రేక్‌కు వెళ్లింది. తొలి సెషన్‌లో స్టోక్స్ వరుసగా 9 ఓవర్లు వేయడం విశేషం. అదిరే పోరాటంతో.. : లక్ష్యం 81 పరుగులు.. ఉన్నవి రెండే వికెట్లు. రెండో సెషన్ సమయానికి గెలిచేందుకు భారత్ ముందున్న పరిస్థితి ఇది. అయితే అనూహ్యంగా బుమ్రా (5), సిరాజ్ (4)ల నుంచి జడేజాకు అద్భుతమైన సహకారం లభించింది. ఓవర్‌లో నాలుగు నుంచి ఐదు బంతులు తానే ఆడడం.. చివరి బంతిని వీరికి వదిలేసే ప్లాన్‌తో జడ్డూ బ్యాటింగ్ సాగించాడు. వోక్స్ ఓవర్‌లో జడేజా ఎల్బీ అయినా రివ్యూ ద్వారా బతికిపోయాడు. బుమ్రాను స్టోక్స్ అవుట్ చేయడంతో తొమ్మిదో వికెట్‌కు 35 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. చివరి వికెట్ మిగిలి ఉండడంతో ఈ సెషన్‌ను మరో అర్ధగంట పాటు పొడిగించారు. అయినప్పటికీ ఇంగ్లండ్ పేసర్ల బంతులను కాచుకున్న జడ్డూసిరాజ్ జోడీ వికెట్‌ను మాత్రం కోల్పోలేదు. జడ్డు ఎక్కువగా తనే స్ట్రయికింగ్ వచ్చేలా చూసుకున్నాడు. చివరకు 150 బంతుల్లో తన కెరీర్‌లోనే నెమ్మదైన అర్ధసెంచరీని సైతం పూర్తి చేశాడు. ఇక విజయానికి 30 పరుగుల దూరంలో జట్టు టీ బ్రేక్‌కు వెళ్లింది. కానీ ఆ తర్వాత భారత్ పోరాటం మరో ఐదు ఓవర్లకే పరిమితమైంది. స్పిన్నర్ బషీర్ ఓవర్‌లో సిరాజ్ ఐదో బంతిని బ్యాక్‌ఫుట్‌తో డిఫెండ్ చేశాడు. కానీ కింద పడగానే బంతి అతడి ప్యాడ్స్ పక్కనుంచి లెగ్ స్టంప్‌ను తాకింది. సిరాజ్ గమనించేలోపే బెయిల్స్ కూడా కిందపడడంతో తను షాక్‌తో క్రీజులో కుప్పకూలగా.. అటు స్టోక్స్ సేన సంబరాలు మిన్నంటాయి.



## ఆర్చర్ కోలుకోలేని దెబ్బ..! టీమిండియాకు షాక్..?

లార్డ్స్ టెస్ట్ ఐదో రోజు ఆరంభంలోనే భారత్‌కు గట్టి షాక్ తగిలింది. ఇంగ్లండ్ ప్రధాన పేసర్ జోఫ్రా ఆర్చర్ టీమిండియాను కోలుకోలేని దెబ్బ తీశాడు. మ్యాచ్ గెలిపిస్తాడని అనుకున్న వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ (9) ఆట ఆరంభంలోనే ఔట్ అయ్యాడు. రెండు బౌండరీలతో మంచి టచ్‌లో కనిపించిన రిషబ్‌ను స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ వెనక్కి పంపించాడు. గుడ్ లెంగ్త్‌లో పడిన బంతి ఒక్కసారిగా ఆఫ్ స్టంప్ అవతలి నుంచి లోపలకు దూసుకొచ్చింది. బంతిని డిఫెన్స్ చేసేందుకు పంత్ ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. యాంగిల్ నుంచి లోపలకు వచ్చిన బంతి అతడి బ్యాట్‌ను దాటుకొని వెళ్లి స్టంప్స్‌ను చెల్లాచెదురు చేసేసింది. దీంతో పంత్ నిరాశగా క్రీజును వీడాడు.

క్యా కట్టారు.. : ఔట్ అయ్యాక పంత్ పెవిలియన్ వైపు నడక సాగించాడు. అయితే ఆర్చర్ అతడ్ని వెంబడిరచి ఏదో కామెంట్ చేశాడు. అయినా టీమిండియా వైస్ కెప్టెన్ స్పందించలేదు. అతడు సైలెంట్‌గా నడుచుకుంటూ డ్రెస్సింగ్ రూమ్ వైపు వెళ్లిపోయాడు. పంత్ ఔట్ అయిన కాసేపటికే భారత్ మరో 2 వికెట్లు కోల్పోయింది. కేఎల్ రాహుల్ (39)ను బెన్ స్టోక్స్ వెనక్కి పంపించాడు. వాషింగ్టన్ సుందర్ (0)ను ఆర్చర్ ఔట్ చేశాడు. ఇలా 11 పరుగుల వ్యవధిలో 3 వికెట్లు కోల్పోయింది టీమిండియా. మెన్ ఇన్ బ్లూ విజయానికి ఇంకా 111 పరుగులు కావాలి. క్రీజులో ఉన్న జడేజా (8 నాటౌట్), నితీష్ రెడ్డి (0 నాటౌట్) చివరి వరకు నిలబడి మ్యాచ్‌ను ముగించాలి. వీరిలో ఒక్కరు ఔట్ అయినా టెయిలెండర్లు నిలబడే పరిస్థితులు కనిపించడం లేదు. కాబట్టి మ్యాచ్‌ను ఫినిష్ చేయాల్సిన బాధ్యత ఇద్దరి మీదే ఉంది.

## సిరాజ్‌కు ఐసీసీ షాక్..!

టీమిండియా పేసర్ మహ్మద్ సిరాజ్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. లార్డ్స్ టెస్ట్ ఐదో రోజు ఆటకు ముందు అతడికి షాక్ ఇచ్చింది ఐసీసీ. అసలేం జరిగిందంటే.. లార్డ్స్ టెస్ట్ ఊహించిన దాని కంటే మరింత ఆసక్తికరంగా సాగుతోంది. రెండు జట్లు ఢీ అంటే ఢీ అంటుండటంతో సెషన్ సెషన్‌కూ ఆధిపత్యం మారుతూ పోతోంది. నాలుగో రోజు ఆటలో అటు ఇంగ్లండ్, ఇటు భారత్ నువ్వానేనా అంటూ పోరాడటంతో మ్యాచ్ రసకందాయంలో పడిరది. అయితే ఓవరాల్‌గా చూసుకుంటే ఆతిథ్య జట్టుదే కాస్త పైచేయిగా కనిపిస్తోంది. ఐదో రోజు ఆట తొలి గంటలో ఎవరు బాగా ఆడితే వాళ్ల వైపే ఫలితం మొగ్గు చూపే అవకాశాలు ఉన్నాయి. ఈ తరుణంలో టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అసలేం జరిగిందంటే.. కొంపముంచిన దూకుడు.. : టీమిండియా ఏస్ పేసర్ మహ్మద్ సిరాజ్‌కు ఊహించని షాక్ తగిలింది. అతడికి జరిమానా విధించారు మ్యాచ్ రిఫరీ. ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్‌లోని లెవల్ 1 నిబంధనను అతిక్రమించినందుకు సిరాజ్ మ్యాచ్ ఫీజులో నుంచి 15 శాతం కోత విధించారు. 'బ్యాటర్‌తో మాట్లాడిన తీరు, వాడిన భాష, చేష్టలు సరిగ్గా లేవు. అంతర్జాతీయ మ్యాచ్‌లో ఇంత దూకుడుగా స్పందించొద్దు. అందుకే జరిమానా విధించాం' అని మ్యాచ్ అధికారులు తెలిపారు. ఉరిమి చూస్తూ.. : లార్డ్స్ టెస్ట్ నాలుగో రోజు ఆటలో ఇంగ్లండ్ సెకండ్ ఇన్నింగ్స్ సమయంలో సిరాజ్ దూకుడుగా సెలబ్రేషన్ చేసుకున్నాడు. ఆతిథ్య జట్టు ఓపెనర్ బెన్ డకెట్‌ను ఔట్ చేశాక అతడి మీదకు దూసుకెళ్లాడు భారత్ పేసర్. డకెట్‌ను సీరియస్‌గా చూస్తూ ఏదో కామెంట్ చేశాడు సిరాజ్. దీనిపై విచారణ జరిపిన మ్యాచ్ అధికారులు.. ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్‌లోని ఆర్టికల్ 2.5ను ఉల్లంఘించడంతో అతడికి మ్యాచ్ ఫీజులో నుంచి 15 శాతం ఫైన్ వేశారు.







## క్రికెట్ రూల్స్‌లో మార్పులు తేవాలి

- అనిల్ కుంబ్లే..!

క్రికెట్ రూల్స్‌లో మార్పులు తీసుకురావాలని భారత మాజీ కెప్టెన్ అనిల్ కుంబ్లే డిమాండ్ చేశారు. సలైవా వాడకంపై నిషేధాన్ని ఎత్తివేయాలని, డ్యూక్ బంతి నాణ్యతను మెరుగుపరచాలని ఐసీసీకి సిఫారసు చేరశారు. ప్రస్తుతం ఇంగ్లండ్‌భారత్ మధ్య టెస్ట్ సిరీస్ జరుగుతుండగా.. డ్యూక్ బంతిపై వివాదం తలెత్తింది. ఓ స్పోర్ట్స్ వెబ్‌సైట్‌తో కుంబ్లే మాట్లాడుతూ.. 'బంతి మృదువుగా మారడం లేదంటే మార్చాల్సిర్నొ చెప్పాడు. ఎందుకంటే చాలా తరుచుగా లయను కోల్పోతుంది. ఇందు కోసం ఏదైనా చేయాలి. బంతి పది ఓవర్లు నిలబడకపోతే బంతిని తరుచుగా మార్చడం సరికాదు. క్రికెట్‌కు మాత్రమే కాదు బంతికి కూడా' అని పేర్కొన్నారు. పది ఓవర్ల మ్యాచ్ తర్వాత బంతిని మార్చడంపై టీమిండియా ప్లేయర్స్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లార్డ్స్‌లో జరుగుతు మూడో టెస్ట్ మ్యాచ్ రెండోరోజు ఉదయం సెషన్‌లో రెండుసార్లు బంతిని మార్చారు. కేవలం పది ఓవర్ల ఆట తర్వాత బంతిని మార్చడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో మాజీ కెప్టెన్ మాట్లాడుతూ గతంలోని తయారీ ప్రమాణాల మేరకు బంతిని తీసుకురావడం ఓ పరిష్కారం కావొచ్చని పేర్కొన్నారు. డ్యూక్ బంతి పాత వెర్షన్‌ను పునరుద్ధరించాలనే డిమాండ్‌కు మద్దతు తెలిపారు. ఐదేళ్ల కిందట అందుబాటులో ఉన్నదాన్ని తిరిగి తీసుకురావడం న్యాయమని తాను భావిస్తున్నానని మాజీ హెడ్‌కోచ్ తెలిపాడు. లాలాజల వాడకంపై నిషేధాన్ని ఎత్తివేయాలని కుంబ్లే డిమాండ్ చేశారు. బంతిని మెరుస్తూ లాలాజలం వాడకంపై నిషేధాన్ని ఎత్తివేయాలని కుంబ్లే ఐసీసీని కోరారు. ఇది బౌలర్లకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. బంతిని మెరిసేలా చేయడం, రివర్స్ స్వింగ్ రాబట్టవచ్చని మాజీ కెప్టెన్ తెలిపాడు.

## ఎంత ఆపినా ఆగకుండా.. ప్లేయర్లను చితకబాదిన కోచ్..!

క్రీడల్లో ఆటగాళ్ల మధ్య ఘర్షణలు జరగడం సర్వసాధారణమే. ప్లేయర్లు పొల్లు పొల్లు కొట్టుకోవడం కామనే. కానీ ఆటగాళ్లను కోచ్ కొట్టిన సందర్భాలు చాలా తక్కువ. అలాంటి ఘటన క్లబ్ వరల్డ్ కప్ ఫైనల్‌లో చోటుచేసుకుంది. అసలేం జరిగిందంటే.. క్రీడల్లో కొట్లాటలు కామనే. అందునా ఫుట్‌బాల్, రగ్బీ, కబడ్డీ, బాక్సింగ్, కరాటే లాంటి కాంటాక్ట్ గేమ్స్‌లో ఇదీ మరీ ఎక్కువ. ఫుట్‌బాల్‌లో దీన్ని ఎక్కువగా చూస్తుంటాం. మ్యాచ్ కీలక దశలో ఉన్న సమయంలో బంతిపై పట్టు కోసం ఆటగాళ్లు తోసుకోవడాలు, ఒకరి మీదకు ఒకరు దూసుకెళ్లడం లాంటివి కామన్. ఒక్కోసారి ఇవి శ్రుతిమించి ఆటగాళ్లు పొల్లు పొల్లు కొట్టుకోవడం లాంటివి కూడా జరుగుతుంటాయి. అయితే ఇందుకు భిన్నంగా ఓ కోచ్ ప్లేయర్లపై గొడవకు దిగాడు. ఎంతమంది



ఆపుతున్నా ఆగకుండా అతడ్ని కొట్టాడు. ఈ ఘటన ఫిఫా క్లబ్ వరల్డ్ కప్ ఫైనల్‌లో చోటుచేసుకుంది. అసలేం జరిగిందంటే.. గొడవ ఆపుతాడనుకుంటే.. : క్లబ్ వరల్డ్ కప్‌లో భాగంగా పారిస్ సెయింట్ జర్మన్ ఎఫ్‌సీచెల్సియా జట్లకు మధ్య సోమవారం ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఇందులో 30 తేడాతో గెలిచిన చెల్సియా కప్‌ను సగర్వంగా అందుకుంది. అయితే ఈ ట్రోఫీ కంటే కూడా మ్యాచ్‌లో జరిగిన గొడవ గురించే ఇప్పుడు జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఫైనల్ మ్యాచ్ ముగిసిన తర్వాత పీఎస్‌జీచెల్సియా జట్ల ఆటగాళ్ల నడుమ గొడవ జరిగింది. ఇందులో పారిస్ సెయింట్ ఎఫ్‌సీ కోచ్ లూయిస్ ఎన్రిక్ జోక్యం చేసుకున్నాడు. గొడవ సద్దుమణిగేలా చేస్తాడేమో అనుకుంటే.. చెల్సియా జట్టు ఆటగాళ్లపై దాడికి దిగాడు లూయిస్. నా తప్పు లేదు.. : అపోజిషన్ టీమ్ స్ట్రైకర్ జావో పెడ్రోను చితకబాదాడు లూయిస్ ఎన్రిక్. దీంతో అతడు వెంటనే కింద పడిపోయాడు. ఆ తర్వాత ఇరు జట్ల ఆటగాళ్లు ఒకరిపై ఒకరు దాడికి దిగారు. దీనికి సంబంధించి వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కోచ్ అంటే ఇలాగేనా ఉండేది అంటూ లూయిస్ ఎన్రిక్‌పై నెటిజన్స్ సీరియస్ అవుతున్నారు. కాగా, గొడవను ఆపేందుకే తాను అక్కడికి వెళ్లానంటూ ఈ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రయత్నించాడు పారిస్ ఎఫ్‌సీ కోచ్.

## ఆంధ్ర ప్రీమియర్ లీగ్ వేలం షురూ..!

ఆంధ్ర ప్రీమియర్ లీగ్ నయా సీజన్‌కు ముందు వేలం ప్రక్రియ షురూ అయింది. విశాఖపట్నం హోటల్ రాడిసన్ బ్లూలో ఆక్షన్ జరుగుతోంది. ఈసారి వేలంలో ఏకంగా 520 మంది ఆటగాళ్లు అదృష్టం పరీక్షించుకుంటున్నారు. ఆల్‌రౌండర్ల కోసం ఫ్రాంచైజీలు తీవ్రంగా పోటీపడుతున్నాయి. వేలంలో ఆల్‌రౌండర్లు జాక్‌పాట్ కొడుతున్నారు. పైలా అవినాష్‌ను రూ.11.5 లక్షలకు రాయల్స్ ఆఫ్ రాయలసీమ జట్టు దక్కించుకుంది. పీవీ సత్యానారాయణ రాజును రూ.9.8 లక్షలకు సొంతం చేసుకుంది భీమవరం బుల్స్ టీమ్.

ఆల్‌రౌండర్లకు అదిరిపోయే ధర.. : త్రిపురాన విజయ్‌ను రూ. 7.55 లక్షలు పెట్టి దక్కించుకుంది సింహాద్రి వైజాగ్ లయన్స్. సౌరభ్ కుమార్‌ను రూ.8.80 లక్షలకు సొంతం చేసుకుంది తుంగభద్ర వారియర్స్ జట్టు. యర్రా పృథ్వీరాజ్‌ను రూ.8.05 లక్షల ధరకు దక్కించుకుంది విజయవాడ సన్ షైనర్స్. జి.మనీష్ రూ.3.45 లక్షల ధర








పలికాడు. అతడ్ని కాకినాడ కింగ్స్ జట్టు కొనుక్కుంది. పి.గిరినాథ్ రెడ్డి రూ.10.05 లక్షల ధర పలికాడు. అతడ్ని రాయలసీమ రాయల్స్ టీమ్ సొంతం చేసుకుంది. ఎమ్. ధీరజ్ కుమార్‌ను రూ.6.05 లక్షలకు దక్కించుకుంది విజయవాడ సన్ షైనర్స్. పి.తపస్వీని రూ.5.30 లక్షల్న పోసి తమ జట్టులోకి తెచ్చుకుంది కాకినాడ కింగ్స్. కాగా, ఏపీఎల్ సీజన్4లో అమరావతి రాయల్స్, విజయవాడ సన్ షైనర్స్, రాయల్స్ ఆఫ్ రాయలసీమ, తుంగభద్ర వారియర్స్, సింహాద్రి వైజాగ్ వారియర్స్, కాకినాడ కింగ్స్, భీమవరం బుల్స్.. ఇలా 7 జట్లు పాల్గొంటున్నాయి. ఐపీఎల్ తరహాలో ప్లేయర్ల ఆక్షన్‌ను నిర్వహిస్తున్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక





# బన్నీతో రొమాన్స్ చేయనున్న ఐదుగురు భామలు

పుష్ప 2 తరువాత మరో బిగ్ ప్రాజెక్ట్‌ను లైన్‌లో పెట్టిన అల్లు అర్జున్, ఆ సినిమాలో గ్లామర్ డోస్ కూడా కాస్త గట్టిగానే ఉండేలా చూసుకుంటున్నారు. ఏకంగా నలుగురు హీరోయిన్ల బన్నీతో రొమాన్స్‌కు రెడీ అవుతున్నారన్న హింట్ ఇచ్చింది మూవీ టీమ్.. అయితే వాళ్ల క్యారెక్టర్స్ ఎలా ఉండబోతున్నాయన్నది ఆసక్తికరంగా మారింది. ప్రజెంట్ ఏఏ 22 వర్క్‌లో బిజీగా ఉన్నారు అల్లు అర్జున్. ఆల్రెడీ ఈ సినిమాలో హీరోయిన్‌గా దీపిక పేరును అఫీషియల్‌గా ఎనౌన్స్ చేశారు. ప్యారలల్ వరల్డ్స్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమాలో దీపిక డైనోసార్స్ కాలం నాటి పాత్రలో వారియర్‌గా కనిపించబోతున్నారు. అదే సమయంలో బన్నీతో రొమాంటిక్ సీన్స్ కూడా ఉంటాయన్న టాక్ వినిపిస్తోంది. తాజాగా ఏఏ 22 కాస్ట్‌లో మరో క్రేజీ నేమ్ ట్రెండ్ అవుతోంది. బన్నీతో రెండు బ్లాక్ బస్టర్ సినిమాల్లో నటించిన రష్మిక మందన్న ఏఏ 22తో హ్యాట్రిక్‌కు రెడీ అవుతున్నారన్నది టాలీవుడ్ సర్కిల్స్‌లో నయా ట్రెండిరగ్ టాపిక్. అందుకే ఈ సినిమాతో ఈ కాంబో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్ కొట్టడం ఖాయం అన్న కాన్ఫిడెన్స్‌తో ఉన్నారు ఫ్యాన్స్. ఈ సినిమాలో మరో ఇద్దరు హీరోయిన్లకు కూడా స్కోప్ ఉంది. ఆ రోల్స్‌కు భాగ్యశ్రీ బోర్సే, మృణాల్ ఠాకూర్ పేర్లను పరిశీలిస్తోంది యూనిట్. ఈ లిస్ట్ చూస్తే ఏఏ 22లో గ్లామర్ డోస్ కాస్త గట్టిగానే కనిపిస్తోందంటున్నారు ఇండస్ట్రీ జనాలు. ఈ సినిమాలో మరో ఇద్దరు హీరోయిన్లకు కూడా స్కోప్ ఉంది. ఆ రోల్స్‌కు భాగ్యశ్రీ బోర్సే, మృణాల్ ఠాకూర్ పేర్లను పరిశీలిస్తోంది యూనిట్. ఈ లిస్ట్ చూస్తే ఏఏ 22లో గ్లామర్ డోస్ కాస్త గట్టిగానే కనిపిస్తోందంటున్నారు ఇండస్ట్రీ ఈ సినిమాలో మరో ఇద్దరు హీరోయిన్లకు కూడా స్కోప్ ఉంది. ఆ రోల్స్‌కు భాగ్యశ్రీ బోర్సే, మృణాల్ ఠాకూర్ పేర్లను పరిశీలిస్తోంది యూనిట్. ఈ లిస్ట్ చూస్తే ఏఏ 22లో గ్లామర్ డోస్ కాస్త గట్టిగానే కనిపిస్తోందంటున్నారు ఇండస్ట్రీ జనాలు. ఈ సినిమాలో మరో ఇద్దరు హీరోయిన్లకు కూడా స్కోప్ ఉంది. జనాలు.

## 'మిస్టర్ రెడ్డి' నిజ జీవిత ప్రేమకథ



స్వీయ నిర్మాణంలో టీఎన్‌ఆర్ (టి.నరసింహా రెడ్డి) హీరోగా నటిస్తూ నిర్మించిన చిత్రం 'మిస్టర్ రెడ్డి'. వెంకట్ వోలాద్రి దర్శకుడు. ఈ నెల 18న ప్రేక్షకుల ముందుకురానుంది. సోమవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో, నిర్మాత టీఎన్‌ఆర్ మాట్లాడుతూ..తన జీవితంలో జరిగిన ప్రేమకథ ఇదని చెప్పారు. ఈ లవ్‌స్టోరీ చాలా కొత్తగా ఉంటుందని, భావోద్వేగాలతో పాటు వినోదప్రధానంగా మెప్పిస్తుందని దర్శకుడు వెంకట్ వోలాద్రి పేర్కొన్నారు. మహాదేవ్, అనుపమప్రకాష్, దీప్తి శ్రీరంగం, భాస్కర్, మల్లికార్జున్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కె.ఎన్.భూషణ్, సంగీతం: కేఎస్‌ఆర్ మ్యూజికల్, రచనదర్శకత్వం: వెంకట్ రెడ్డి వోలాద్రి.

## దుల్కర్‌కు జోడీగా పూజా హెగ్డే..?




బుట్టబొమ్మ పూజా హెగ్డేకు హిట్ అనేది పలకరించి దాదాపు అయిదేళ్లు కావస్తుంది. 'అల వైకుంఠపురం' తర్వాత ఆమెకు హిట్ లేదు. కానీ అవకాశాలు మాత్రం తలుపు తడుతూనే ఉన్నాయి. పూజా హెగ్డే అందమే అందుకు కారణం కావొచ్చు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ తమిళ అగ్ర నటుడు విజయ్ చివరి చిత్రం 'జననాయగన్'లో హీరోయిన్‌గా నటిస్తున్నది. అలాగే లారెన్స్ స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న 'కాంచన 4' లోనూ ఈ బుట్టబొమ్మే కథానాయిక. రీసెంట్‌గా సూపర్‌స్టార్ రజనీకాంత్ 'కూలీ' సినిమా స్పెషల్ సాంగ్‌లో కూడా పూజా నర్తించిన విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం ఈ అందాలభామను మరో అద్భుత అవకాశం వరించిందట. దుల్కర్ సల్మాన్ తెలుగులో ఓ ప్రేమకథా చిత్రంలో నటిస్తున్నారు. నూతన దర్శకుడు హరి దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ సినిమాలో పూజా హెగ్డే కథానాయికగా ఎంపికైనట్టు తెలుస్తున్నది. అదే నిజమైతే.. పూజా రొట్టె విరిగి నేతిలో పడ్డట్టే.

## 'కింగ్‌డమ్' సినిమాపై ఆ రూమర్స్ నమ్మకండి : నాగవంశీ



రౌడీ హీరో విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'కింగ్‌డమ్'. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. ఈ ఏడాది మే 30న విడుదల కావాల్సి ఉన్న ఈ చిత్రం పలు కారణాల వలన వాయిదా పడుతూ వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమాను జూలై 31న తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. అయితే ఈ సినిమాను హిందీలో విడుదల చేయట్లేదని రూమర్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా ఈ వార్తలపై స్పందించాడు నిర్మాత నాగవంశీ. కింగ్‌డమ్ చిత్రం జూలై 30న తెలుగుతో పాటు తమిళం హిందీ భాషల్లో విడుదల కాబోతుందని సోషల్ మీడియాలో వస్తున్న రూమర్‌స్‌ని నమ్మకండంటూ తెలిపాడు. ప్రస్తుతం హిందీలో ఈ సినిమా టైటిల్ వివాదంలో ఉందని త్వరలోనే కొత్త టైటిల్‌తో రాబోతున్నట్లు తెలిపాడు. కింగ్‌డమ్ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగ వంశీ, తాజాగా ఈ వార్తలపై స్పందించాడు నిర్మాత నాగవంశీ. కింగ్‌డమ్ చిత్రం జూలై 30న తెలుగుతో పాటు తమిళం హిందీ భాషల్లో విడుదల కాబోతుందని సోషల్ మీడియాలో వస్తున్న రూమర్‌స్‌ని నమ్మకండంటూ తెలిపాడు. ప్రస్తుతం హిందీలో ఈ సినిమా టైటిల్ వివాదంలో ఉందని త్వరలోనే కొత్త టైటిల్‌తో రాబోతున్నట్లు తెలిపాడు. కింగ్‌డమ్ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీలో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నది. సత్యదేవ్ కీలకపాత్రలో నటిస్తున్నాడు. అనిరుధ్ రవిచంద్ర మ్యూజిక్ అందిస్తున్నాడు.

## తొలిసారి టాలీవుడ్ తెరపై మెరిసిన తార ప్రీతి ముకుందన్..!




'కన్నప్ప' సినిమాతో తొలిసారి టాలీవుడ్ తెరపై మెరిసిన తార ప్రీతి ముకుందన్. 'కన్నప్ప'ను వీక్షించిన యువతరం ప్రీతి ముకుందన్ అందచందాల గురించి ప్రత్యేకంగా మాట్లాడుకున్నారు. ఓ విధంగా ఈ తమిళ సోయగం ఆ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని చెప్పొచ్చు. 'కన్నప్ప'లో ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు ప్రీతి ముకుందన్. 'కన్నప్ప' ఓ అరుదైన అవకాశం. అదృష్టం కొద్దీ వచ్చిన అవకాశం అది. ఈ సినిమాలో ప్రభాస్‌తో కలిసి నటించడం ఎప్పటికీ మరిచిపోలేని అనుభవం. ఆయన చాలా స్వీట్ పర్సన్. ఆయన ఎక్కడుంటే అక్కడ పాజిటివిటీ ఉంటుంది. ఆ ప్రత్యేకత స్క్రీన్‌పై కూడా కనిపిస్తుంది. పాన్‌ఇండియా సూపర్‌స్టార్ అయినా.. ఎక్కడా ఆ భేషజం ఆయనలో కనిపించదు. సెట్‌లో అందర్నీ గౌరవిస్తారాయన. ఎవర్నీ చిన్నచూపు చూడరు.' అంటూ చెప్పుకొచ్చింది ప్రీతి ముకుందన్.

## మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న విశాల్..!



సంక్రాంతికి విడుదలైన మదగజరాజాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు విశాల్. అతను హీరోగా తాజాగా సూపర్ గుడ్ ఫిలిమ్స్ అధినేత ఆర్.బి. చౌదరి కొత్త చిత్రాన్ని ప్రారంభించారు. ప్రముఖ కథానాయకుడు విశాల్ హీరోగా 35వ చిత్రం మొదలైంది. దీనిని సీనియర్ నిర్మాత ఆర్.బి. చౌదరి తన సూపర్ గుడ్ ఫిలిమ్స్ బ్యానర్ లో నిర్మిస్తుండటం విశేషం. 1990లో 'పుదు వసంతం' తో సూపర్ గుడ్ ఫిలిమ్స్ సంస్థ మొదలైంది. అప్పటి నుండి ఇప్పటి వరకూ ఆర్. బి. చౌదరి 98 చిత్రాలు నిర్మించారు. ఆయన బ్యానర్ నుండి వస్తున్న 99వ చిత్రం ఇది. విశాల్ హీరోగా ఆర్.బి. చౌదరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమంలో జులై 14 ఉదయం అట్టహాసంగా చెన్నయ్ లో జరిగాయి. దర్శకుడు వెట్రిమారన్, శరవణ సుబ్బయ్య, మణిమారన్, వెంకట్ మోహన్, శరవణన్ దీనికి హాజరయ్యారు. అలానే హీరోలు కార్తీ, జీవా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సినిమాకు రవి అరసు దర్శకత్వం వహిస్తున్నారు. విశాల్, రవి అరసు కాంబోలో వస్తున్న తొలి చిత్రం ఇది. ఈ సినిమాలో దుషార విజయన్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ యేడాది సంక్రాంతి కానుకగా విడుదలైన 'మదగజరాజా'కు రిచర్డ్ ఎం. నాథన్ సినిమాటోగ్రాఫర్ గా వ్యహరించారు. ఆయనే ఈ సినిమాకూ వర్క్ చేస్తున్నారు. అలానే విశాల్ 'మార్క్ ఆంటోనీ'కి సంగీతం అందించిన జి.వి. ప్రకాశ్ కుమార్ ఈ తాజా చిత్రానికి స్వరాలు విజయన్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ యేడాది సంక్రాంతి కానుకగా విడుదలైన 'మదగజరాజా'కు రిచర్డ్ ఎం. నాథన్ సినిమాటోగ్రాఫర్ గా వ్యహరించారు. ఆయనే ఈ సినిమాకూ వర్క్ చేస్తున్నారు. అలానే విశాల్ 'మార్క్ ఆంటోనీ'కి సంగీతం అందించిన జి.వి. ప్రకాశ్ కుమార్ ఈ తాజా చిత్రానికి స్వరాలు సమకూర్చుతున్నారు. తంబి రామయ్య, అర్జై ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ సినిమా షూటింగ్ చెన్నయ్ లోనే జరుగునుంది. సింగిల్ షెడ్యూల్ లో 45 రోజుల్లో చిత్రీకరణ పూర్తి చేస్తామని దర్శక నిర్మాతలు తెలిపారు.

## సైజ్‌జీరోకు కొత్త డెఫినేషన్ కరీనా కపూర్..!

వయసు మీద పడినా కానీ స్లిమ్‌గా, గ్లామర్‌గా కనిపించాలనుకుంటారు సినీతారలు. సైజ్ జీరో ట్యాగ్ కోసం తపన పడుతుంటారు. అలా కనిపిస్తేనే ఈ పోటీ ప్రపంచంలో ఎక్కువ కాలం ఇండస్ట్రీలో నిలబడగలుగుతారు. ఈ విషయంలో ఏ పరిశ్రమకు చెందిన హీరోయిన్ అయినా తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. అది బాలీవుడ్‌లో ఇంకాస్త ఎక్కువ. అలా బీటౌన్‌లో సైజ్‌జీరోకు కొత్త డెఫినేషన్ ఇచ్చారు కథానాయిక కరీనా కపూర్. ఆమె ఒక ఫిట్‌నెస్ ఫ్రీక్. 2008 నుంచి ఆమెకు డైటీషియన్‌గా వ్యవహరిస్తున్న రుజుత దివికర్ ఆ సీక్రెట్‌ను బయటపెట్టారు. 40 ఏళ్ల వయసు, ఇద్దరి పిల్లలకు తల్లయినా ఆమె ఇప్పటికీ నాజుగ్గానే కనిపిస్తున్నారు. దాని వెనకున్న రహస్యాన్ని చెప్పుకొచ్చారు. 18ఏళ్లగా కరీనా ఒకే రకమైన ఆహార నియమాలు పాటిస్తున్నారని చెప్పారు.

"కరీనా డే డ్రైఫ్రూట్స్‌తో మొదలవుతుంది. రాత్రంతా నానబెట్టిన బాదం, కిస్‌మిస్, అంజీరా తీసుకుంటారు. పొద్దునే వర్కవుట్స్ తర్వాత అల్పాహారంగా పరాటా లేదా పోహా ఎక్కువగా తింటారు. భోజన సమయం వరకు మంచి నీళ్లు తాగుతారు. మధ్యాహ్నం లంచ్‌లో అన్నం, పప్పు ఉండాల్సిందే. సాయంత్రం చీజ్ టోస్ట్ తింటారు. దీనితో పాటు, కాలాన్ని బట్టి లభించే ఫ్రెష్ ఫ్రూట్స్ తింటారు. వేసవిలో ఎక్కువగా మామిడి పండ్లు నేరుగా లేదా మిల్క్ షేక్ రూపంలో తీసుకుంటారు. ఇక రాత్రి భోజనం నెయ్యితో చేసిన కిచిడీ లేదా పులావ్ తింటారు. షూటింగ్‌లో సమయంలో ఈ మెనూలో కొన్ని మార్పులు ఉంటాయి. అక్కడ మాత్రం అన్నం, పప్పు తో సరిపెట్టుకుంటారు. షూటింగ్ లేని రోజుల్లో ఇంట్లో చేసే రోటీ, కూర ఉండాల్సిందే. కరీనా వారంలో ఐదు రోజులు నెయ్యితో చేసిన కిచిడీ తినేందుకు ఆసక్తి చూపుతారు" అని దివికర్ పంచుకున్నారు. ఇదే విషయంపై కరీనా కూడా స్పందించారు. 1015 రోజులు అదే పప్పు, అన్నం, పెరుగన్నం చేసి తన ఇంట్లో పనిచేసే వంటమనిషి విసిగిపోతాడని తెలిపింది. 'మేడమ్.. ఇక నేను ఏ వంట చేయాలి' అంటాడు. నాకు మాత్రం రోజూ అదే తిన్నా ఏమాత్రం విసుగురాదు. సాయంత్రం ఆరు గంటలకే డిన్నర్ అయిపోతుంది. రాత్రి 9.30 గంటలకు నిద్ర పోవాల్సిందే. ప్రపంచం నిద్రలేవక ముందే నా వర్కవుట్స్ పూర్తవుతాయి. వీటి వల్ల నా స్నేహితులు కూడా నన్ను నైట్ పార్టీలకు పిలవడం మానేశారు. నా శరీరాకృతి చూసి, నేను ఎక్కువగా క్వినోవా తీసుకుంటానన్న ప్రచారం ఉంది. అందులో నిజం లేదు" అని కరీనా చెప్పుకొచ్చింది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in